ఏఐవైఎఫ్ క్రియాశీలక పోరాటలకు సన్నద్ధం కావాలి

జెండా ఆవిష్కరణలో సీపీఐ జిల్లా కార్యదర్శి జి. చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : యువత ఎదుర్కొంటున్న సమస్యపై ఏఐవైఫ్ క్రియాశీలక ఉద్యమాలకు సిద్ధం కావాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న యువత వ్యతిరేఖ విధానాలపై సమరశీలా పోరాటలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జి. చంద్ర పిలుపునిచ్చారు. బుధవారం ఏఐవైఎఫ్ జిల్లా కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 1959 సం. మే 3 వ తేదీన ఢిల్లీ లో యువత ను రాజకీయ, ఆర్థిక, సామాజికంగా చైతన్యవంతులను చేసి యువత ఎదుర్కొంటున్న సమస్య లపై పోరాటలు చేసేందుకు ఏఐవైఫ్ ఏర్పాటు చేసారన్నారు. 64 సం. సుధీర్ఘ చరిత్రలో ఎన్నో క్రియాశీలక ఉద్యమాలు నిర్వహించి దన్నారు. నిరుద్యోగం, అవినీతి, పేదరికం పై అలుపెరగని పోరాటలు చేసిందన్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న యువత వ్యతిరేఖ విధానాలపై నిర్మాణత్మాకమైన పోరాటలు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్రంలో ఖాళీగా వున్నా 2 లక్షల 25 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తుందన్నారు. గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదల చేయాలనీ, గ్రూప్ 1, డియస్సి, ఫారెస్ట్, రెవెన్యూ విభాగాల్లో ఖాళీగా వున్నా ఉద్యోగాలను భర్తీ చేయాలని పోరాటలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అవినీతి నిర్మూలన చేస్తామని నల్లధనం వెలికి తీస్తామని వారికి ఒక్కరే ఖాతాలో 15 లక్షలు లెక్క వేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అవినీతికి మారుపేరుగా ప్రభుత్వ రంగ సంస్థలు ఆస్తులు అన్నీ ప్రైవేటుపరం చేస్తూ నిరుద్యోగ ఇండియాగా మార్చిందన్నారు. పెద్ద పెద్ద కార్పొరేట్ సంస్థల రుణమాఫీలు చేస్తున్నదీ ఇవన్నీ ప్రజలు అడగకుండా ఉండేందుకు హిందుత్వాన్ని అడ్డుపెట్టుకుంది నూటికి ఎనభై మంది ఉన్న హిందువుల కోసం బిజెపి ఏం చేసిందని ప్రశ్న వేసుకుంటే చేసిన మేలు ఏమీ లేదని సమాధానం నిరుద్యోగం పేదరికం ధరలు పెరుగుదల అనుభవించేది హిందువులు కాదా ? ప్రభుత్వ ఆస్తులలో హిందువులకు వాటా ఉండదా? హిందుత్వం మూసుగు ధరించి వ్యాపారం చేస్తున్నది హిందుత్వం మూసుగు తొలగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది. ఇలా యువతను చైతన్య వంతులను చేస్తూ ఏఐవైఫ్ ఉద్యమిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి గంగ సురేష్, అధ్యక్షులు దస్తగిరి, నగర కన్వీనర్ మైనుద్దీన్, నాయకులు చైతన్య, నాగార్జున, జోన్సన్, రాజేష్ నాగేంద్రరెడ్డి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ ఆలోచన ఉపసంహరించుకోవాలి : సీపీఐ

విశాలాంధ్ర - కమలాపురం : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కన్నా ఆలోచన ఉపసమిం చుకొని 100% సామర్థ్యంతో ప్రభుత్వ ఆధీనంలో నడపాలని విభజన చట్టంలోని రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ కడప ఉక్కు ఫ్యాక్టరీ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నిర్మిం చాలని సిపిఐ కమలాపం ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం నాడురాష్ట్ర వ్యాప్తంగా 10 వామపక్ష పార్టీలు కార్మిక సంఘాల నేతృత్వంలో తలపెట్టిన రాష్ట్ర వ్యాప్తంగా ఉదయం 9 నుండి 11 గంటల మధ్యలో రాస్తారోకో జయప్రదం కోరుతూ కమలాపురం అడ్డరోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య, జి నాగేశ్వరరావు, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పల్లా వరప్రసాద్, ఎఐటియుసి నాయకులు సుబ్బరాయుడు, అనిత, సారమ్మ, జై కుమారి, వరలక్ష్మి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీల ద్రోహి జగన్ :టీడీపీ

విశాలాంధ్ర - చెన్నూరు : ముస్లిం మైనార్టీల ద్రోహి రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మంజూర్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం చెన్నూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేద మైనారిటీల కోసం దుల్హన్ పథకం ఉండేదని, ప్రస్తుత ప్రభుత్వంలో ప్రభుత్వం నుండి మైనారిటీలకు ఎటువంటి సాయం అందుకుండా పోయిందన్నారు. రంజాన్ మాసంలో ఒక మైనారిటీ కుటుంబానికైనా రంజాన్ తోఫా అందించిన పాపను పోలేదన్నారు. గత ప్రభుత్వంలో దుల్హన్ పథకం కింద కుటుంబానికి 50వేల రూపాయల ఆర్థిక సాయం పేద ముస్లిం లకు పెళ్ళికానుక వచ్చేదని, అటువంటి ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. నేడు మండల పరిధిలోని హజ్ హౌస్ ను నిర్వీర్యం చేసి, మైనారిటీల పరువుపై దెబ్బ కొట్టాడు అన్నారు. రాబోయే ఎన్నికలలో ముస్లింలంతా తెలుగుదేశం ప్రభుత్వానికి అండగా ఉండి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలని అప్పుడే మన ముస్లింలకు ప్రభుత్వ పథకాలు అందుతాయని ఆయన పేర్కొన్నారు.

పాలీసెట్ నమూనా పరీక్షలకు విశేష స్పందన

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్)లో నిర్వహించే పాలీసెట్ నమూనా (మాక్) పరీక్షలకు విద్యా ర్థుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఇక్కడ స్నేహితఅమృత హస్తం సేవా సమితి, ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పాలిసెట్ ప్రవేశ పరీక్షలో ఉచిత కోచింగ్ సెంటరు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది కూడా ఇక్కడ పాలిసెట్ ప్రవేశ పరీక్షల కోచింగ్ సెంటరును ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో వరుసగా అంటే మూడోరోజు కూడా నమూనా పరీక్షలు ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఉపాధ్యాయులు మాట్లాడు తూ మాక్ పాలీసెట్ పరీక్షలకు విశేష స్పందన లభించిం దన్నారు. పులివెందుల ప్రాంత గ్రామీణ, ట్టణ ప్రాంతాల నుంచే కాకుండా అన్నమయ్య, సత్యసాయి , అనంతపురం జిల్లాల నుంచి మొత్తం 260 మంది విఆ్యర్థులు నమూనా పరీక్షలకు హాజరయ్యా రన్నారు. ఈ పరీక్షలకు హాజరవడం ద్వారా ఈ నెల 10వ తేదీన ఆయా జిల్లాలల్లో నిర్వహించే 2023 ప్రవేశ పరీక్షలపై అవగాహన ఉంటుందన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించడానికి మాక్ పరీక్షలు ఎంతో దోహదపడ తాయన్నారు. వారంరోజుల పాటు నిర్వహించే ఈ నమూనా పరీక్షలకు నిరుపేద, పేద విద్యార్థులకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రతి రోజు ఎప్పటికప్పుడు ప్రశ్నా పత్రాలు రాసే అవకాశం ఉచిత ఉపాధ్యాయ బృందం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కును పరిరక్షించుకుందాం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో 32 మంది బలిదానం ఫలితంగా విశాఖ ఉక్కు కర్మాగారం ఏర్పాటైందని సీపీఐజిల్లా కార్యవర్గ సభ్యులు ఎంవి సుబ్బారెడ్డి అన్నారు. అలాంటి పెద్ద ప్రభుత్వరంగ సంస్థను కారుచౌకగా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఆయన ఆరోపించారు. బుధవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో పార్టీ పిలుపు మేరకు విశాఖ ఉక్కు అంశంపై నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఐటియూసి మండల కార్యదర్శి నారాయణ, సీనియర్ నాయకులు భీమరాజు, ఓబుల్‌రెడ్డి, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి లీలాకృష్ణ, మస్తాన్, కార్మిక నాయకులు రామన్న, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

పులివెందుల ప్రాంతీయ ఆసుపత్రికి ఏ గ్రేడ్: ఓఎస్డీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంతీయ ఆసుపత్రికి ఏ-గ్రేడ్ లభించినట్లు ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో బుధవారం సూపరిండెంట్ డేవిడ్‌సెల్వన్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన అభివృద్ధి మండలి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడు తూ ఇది వరకు సి డ్రేడ్‌లో ఉన్న ఆసుపత్రికి ఏ-గ్రేడ్ లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాగా వైఎస్సార్ జిల్లాలో మొట్టమొదటిసారిగా పులివెందుల ఆసుపత్రిలో ఇటీవల హైస్టర్‌క్టమి ఆపరేషన్‌ను డీసీహెచ్ఎస్ హిమదేవి విజయ వంతం చేయడం అభినందనీయమన్నారు. వందపడకల ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రిగా సర్దుబాటు చేయాల్సి వచ్చిందన్నారు. దీని వల్ల రూములులేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని, నిర్మాణదశలో ఉన్న రూములను వెంటనే పూర్తయ్యేందుకు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. అత్యవర సమయాలల్లో మున్సిపల్ నీటిని ఆసుపత్రికి సరఫరా చేయాలని కమిటీ సభ్యులు ఓఎస్డీ ద్వారా కమిసనరును కోరారు. ఈఎన్‌టి సదరం క్యాంపును ఇక్కడే నిర్వహించేందుకు సౌండ్‌ప్రూఫ్ రూమును ఏర్పాటు చేయాలని ఓఎస్డీని కమిటీ సభ్యులు కోరారు. ఆసుపత్రికి సంబంధించిన తదితర అంశాలను సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ ఆపాలి

విశాలాంధ్ర-బద్వేల్ : వామపక్ష కార్మిక సంఘాల కమిటీల పిలుపుమేరకు విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నిరసనగా బద్వేల్ పట్టణంలోని జాతీయ రహదారిపై రాస్తారోకోను నిర్వహించారు. ఈ రాస్తారోకోను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్ సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు మాట్లాడుతూ దేశంలోనే తలమానికగా నిలిచిన రాష్ట్రానికి ఆర్థిక గని అయినా విశాఖ ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు అమ్మ చూపడం ఆంధ్ర ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటమేనని వారు ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున వాహనాలు నిలిచి పోయాయి ఈ రాస్తారోకోలో సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి చంద్ర మోహా న్ రాజు, ఏఐటియుసి ఏరియా అధ్యక్ష కార్యదర్శులు జివిఎల్ నరసింహ, పివి రమణ, సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు, ఏఐటియుసి ఏరియా ఉపాధ్యక్షులు ఇర్ల నాగేష్, గోపారం మండల కార్యదర్శి గూడూరు పెంచలయ్య, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చిన్ని, రజక ఉత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ నాగరాజు, ఆటో యూనియన్ నాయకులు నరసింహ, కార్మిక సంఘాల నాయకులు రవీంద్ర, రేనాటి శీను, పాండు, నాగ సుబ్బయ్య, సుబ్బారెడ్డి, ఏసన్న, మోరా లచ్చుమ్మ, అనంతమ్మ, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఐగా సంజీవరెడ్డి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని కలమల్ల పోలీసుస్టేషన్ ఎస్ఐగా టి.సంజీవరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎర్రగుంట్ల ఎస్ఐగా పనిచేసిన అనుభవం సంజీవరెడ్డికి ఉంది. ఈ నేపథ్యం లో అసాంఘీక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తారని ఈ ప్రాంత ప్రజలు ఆశిస్తున్నారు. సంజీవరెడ్డి విశాలాంధ్రతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ విధి నిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరించి సామాన్య ప్రజలకు సైతం న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రకృతి వనరులైన ఖనిజ సంపద అక్రమ రవాణాకు గురికాకుండా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. అనంతరం ఆయన తన పరిధిలోని ఆటో డ్రైవర్లను స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు పలు సలహాలు, సూచనలు చేశారు.

రసవత్తరంగా బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర-లింగాల: లింగాలలో నూతనంగా నిర్మించిన ఆలయం లో సీతారామలక్ష్మణ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం సంద ర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన బండలాగుడు పోటీలు రసవత్తరం తలపించారు. ఈ పోటీలను వైసీపీ విభాగం వైద్యుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అభిషేక్‌రెడ్డి ప్రారంభించారు. ఈ పోటీలల్లో ప్రథమ బహుమతి తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా బాలాపూర్‌కు చెందిన వృషభరాజముల యజమాని ప్రసన్నరెడ్డి సాధించారు. ద్వితీయ స్థానంలో అనంతపురం జిల్లా గార్లదిన్నెకు చెందిన రామాంజనేయుల వృషభాలు నిలిచాయి. అలాగే కడప జిల్లా బాలుగారిపల్లెకు చెందిన రమణా రెడ్డి వృషభాలు తృతీయ స్థానంలో నిలిచాయి. వరుసగా ప్రథమ బహుమతి రూ.80వేలు, ద్వితీయ బహుమతి రూ.50వేలు, తృతీయ బహుమతి రూ.35వేలు చొప్పున నగదు పురస్కారాన్ని అందజేశారు. నాల్గో స్థానంలో నిలిచిన వైఎస్సార్ జిల్లా చెర్లోపల్లెకు చెందిన భరత్‌కుమార్, శివరామిరెడ్డిలకు చెరొక రూ.25వేలు చొప్పున నగరు పురస్కారాన్ని అందజేశారు. ఐదో బహుమతి కడప జిల్లా లావనూరుకు చెందిన వైవి నారాయణరెడ్డి, చల్లా శివారెడ్డిలకు రూ.15వేలు ,ఆరో బహుమతి నంద్యాల జిల్లా బిర్లాలపురం చెందిన బి గోవర్ధన్‌రెడ్డి రూ.10వేలు, మిగిలిన వారికి రూ.5వేలు చొప్పున ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ప్రథమస్థానంలో నిలిచిన వారికి వైసీపీ నేత సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ప్రత్యేకంగా రూ.10116లు నగదు, అలాగే అలవలపాటి రామచంద్రారెడ్డిలు రూ.5వేలు నగదును అందజేశారు.

జీవితంలో సాంకేతిక విజ్ఞానం ఎంతో అవసరం

విశాలాంధ్ర-వేంపల్లె: నిజజీవితంలో శాస్త్ర సాంకేతిక విజ్ఞానం ఎంతో అవసరమని ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు అన్నారు. స్థానిక వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన సమా వేశంలో ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతికత అభివృద్ధి చెందిన తర్వాత మానవ వికాసం ఎలా జరిగిందో వివరించారు. విద్యార్థులు వైద్యరంగంలో, వ్యవసాయ, విద్యారంగం, బ్యాంకింగ్ రంగంలో శాస్త్రసాంకేతిక లాభాలు, నష్టాలను ఆయన విశదీకరించారు.

భూవివాదంలో తూగుట్ల, మహేశ్వరరెడ్డి ఉన్నట్లు నిరూపిస్తే రాజీనామా

పోలీస్ అధికారులకు ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి సవాల్

విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయపేట మండలంలో ఇటీవల చోటు చేసుకున్న భూవివాద ఘటనలో పులివెందుల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తూగుట్ల మధుసూదన్‌రెడ్డి, అలాగే చక్రాయపేట మండలం టీడీపీ కన్వీనరు మహేశ్వరెడ్డిలు ఉన్నట్లు నిరూపిస్తే తాను పదవికి రాజీనామా చేస్తానని పోలీస్ అధికారులకు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి సవాల్ విసిరారు. పులివెందుల పట్టణంలోని ఆయన స్వగృహంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ నాగులగుట్లపల్లె భూవివాదం కేసులో టీడీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడం ఆక్షేపణీయమన్నారు. వైసీపీ నాయకులు రాజకీయ ప్రేరేపిత కుట్రలకు పాల్పడు తున్నారన్నారు. గత నెల 30వ తేదీన ఘటన జరిగితే ఆ తర్వాత మరుసటి రోజు మధ్యాహ్నం ప్రాంతంలో కేసులు నమోదు చేశారన్నారు. రోజంతా తర్జనభర్జనపడి ఎస్ఐ మల్లికార్జునరెడ్డితో పాటు ఇరువురు సిఐలు ఈ కుట్ర పన్నారన్నారు. బాధితులు చేసిన ఫిర్యాదులో మహేశ్వరరెడ్డి, మధుసూదన్‌రెడ్డిల పేర్లు లేకపోయినప్పటికీ ఆ ముగ్గురు కూడబలుక్కుని కేసులో అక్రమంగా కావాలనే దురుద్దేశంతో ఇరికించారని ఆరోపించారు. వాస్తవానికి ఆరోజు మహేశ్వరరెడ్డి బెంగళూరులో , మధు కూడా పులివెందుల పట్టణంలో ఉన్నారన్నారు. వీళిద్దరిపై ఫేక్ కేసు బనాయించడం అన్యాయమన్నారు. గతంలో పులివెందుల కోర్టు మేజిస్ట్రేట్ గాలి కాంతిమతి కూడా ఒక సంఘటనలో తప్పుడు విధానాలను అవలంబించిన తీరు ఆమెను విధుల నుంచి తొలగించారన్నారు. అప్పటి కాంగ్రెస్ నాయకుల మాటలు విన్న కాంతిమతి నేడు ఇంటి వద్ద ఉంటోందన్నారు. భవిష్యత్‌లో పోలీస్ అధికారులకు కూడా ఇదే పనిష్మెంట్ తప్పదని హెచ్చరించారు. టీడీపీ అధికారంలోకి రాగానే అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారులందరిపై కూడా చర్యలు ఉంటాయని, ఏ ఒక్క అధికారి కూడా తప్పించుకునే అవకాశం ఉండదన్నారు. ఇటీవల శాసనమండలి ఎన్నికల్లో పట్టభద్రులు నిర్ణయాత్మక శక్తిని చాటారన్నారు. వైసీపీని భూస్థాపితం చేయడంలో ఆ పార్టీ నాయకులకు పాలుపోవడంలేదని, అందుకే దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. అక్రమ కేసులపై న్యాయస్థానం ద్వారా తాము నిరూపించుకుంటా మన్నారు. ఈ లోపు ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే ఉండదన్నారు. కావున చక్రాయపేట ఘటనలో టీడీపీ నాయకులపై బనాయించిన అక్రమ కేసులపై మరోమారు పునరాలోచించుకోవాలని, వాటిని వెంటనే ఎత్తివేయాలని రామగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు.

మ్యాన్‌ఫాక్చరింగ్ ఛార్జీలు తూచ్

మున్సిపల్ ఆదాయానికి తూట్లు- వాణిజ్య,ఆదాయ పన్నులు ఎగవేత

రూ.కోట్లలో వ్యాపారం- జీఎస్టీ ఊసేలేదు- ఐటీ అధికారుల ఆరా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని వాడవాడలా వెలుస్తున్న గణేశుడి విగ్రహాల తయారీ కేంద్రం ఎర్రగుంట్లలో ఉంది. స్థానికంగా ఓ వ్యాపారి సదరు విగ్రహాలను ఇక్కడే తయారు చేసి రాయలసీమ జిల్లాలతో పాటు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు సైతం ఎగుమతి చేసి విక్రయిస్తున్న వైనం మనం చూస్తున్నాం. సహజంగా విగ్రహాల తయారీకి అనేక రకాల అనుమతులు తీసుకోవాల్సి ఉంది. తయారీ కేంద్రానికి సంబంధించి జిల్లా చిన్నతరహా పరిశ్రమల శాఖ నుండి అనుమతులు పొందాల్సి ఉంది. తద్వారా సదరు వ్యక్తికి సంబంధించిన ఫర్మ్‌కు చిన్నతరహా పరిశ్రమల శాఖ అధికారులు గుర్తింపునిస్తారు. ఈ సంస్థ ద్వారా తయారీ, తయారీ, అమ్మకాలకు సంబంధించి మ్యాన్‌ఫ్యాక్చరింగ్ ఛార్జీలు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు పురపాలికకు అందుతాయి. ముఖ్యంగా వ్యాపార లావాదేవీలకు సంబంధించి సదరు విగ్రహాల తయారీదారుడు వాణిజ్య, ఆదాయ పన్నులతో పాటు ముఖ్యంగా జీఎస్టీ ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. తద్వారా ఆయాశాఖలకు పెద్ద మొత్తంలో రాబడి వచ్చే అవకాశం ఉంది. అయితే ఇవన్నీ ఏమీ లేకుండానే సదరు వ్యక్తి ప్రతి ఏటా వందల సంఖ్యలో విగ్రహాలను తయారు చేసి విక్రయిస్తున్న సంగతి బహిరంగ రహస్యమే. రూ.కోట్లలో జరిగే ఈ వ్యాపారం ద్వారా ప్రభుత్వం ఆదాయం కోల్పోతున్న సంగతి ఈ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. ఒక్కో విగ్రహం రూ.పదివేల నుండి రూ.లక్షకు పైబడి ధరలతో అమ్ముతుండడం విశేషం. విగ్రహాల అమ్మకాల సమయంలో సదరు వ్యక్తి కొనుగోలుదారులకు ఎలాంటి బిల్లులు ఇవ్వకపోవడంతో పాటు నగదు చెల్లింపుకు సంబంధించి రశీదు కూడా ఇవ్వకపోవడం గమనార్హం.

రాజకీయ అండదండలు: స్థానికంగా విగ్రహాల తయారీ అమ్మకాల్లో ధీట్టగా పేరుగాంచిన సదరు వ్యక్తికి పలువురి అధికార పార్టీ నేతల అండదండలు పుష్కలంగా లభిస్తుండడంతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవ హరిస్తున్నప్పటికీ స్థానిక పురపాలిక అధికారులు ఏమీ చేయలేకపోతున్నారన్న వాదన బలంగా వినిపి స్తోంది. మ్యాన్‌ఫాక్చరింగ్ ఛార్జీల అంశంపై పురపాలి కకు సంబంధించిన ఓ అధికారిని వివరణ కోరే ప్రయత్నం చేయగా తాము చర్యలకు ఉపక్రమించిన ప్రతి సందర్భంలోను అధికార పార్టీ ఉన్నతస్థాయి నేత ద్వారా ఫోన్ చేయించడం జరుగుతోందని వాపోయారు. దీంతో తాము ఏమీ చేయలేకపోతున్నామని విచారం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఇటీవల ఓ వ్యక్తి పురపాలిక పరిధిలో ఫ్లయాష్‌తో కూడిన సిమెంటు ఇటుకల తయారీకి అనుమతి కోరగా మున్సిపల్ అధికారులు తిరస్కరించారు. ఫ్లయా ష్ ద్వారా వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందంటూ సదరు వ్యక్తికి అనుమతి ఇవ్వకపోవడం గమనార్హం. కానీ ఎలాంటి అనుమతులు లేకుండానే విగ్రహాల తయారీ కొనసాగుతున్నప్పటికీ చర్యలు తీసుకోకపోవడం ఏ మేరకు సబబో సంబంధిత ఉన్నతాధికారులు ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉంది. రాబడికి సంబంధించి అన్ని రకాల వనరులను ఒడిసి పట్టుకోవాల్సిన అధికారులు తమ కళ్ల ముందే రూ.కోట్లలో వ్యాపారాలు చేస్తూ ప్రతి ఏటా రూ.లక్షలు సంపాదిస్తున్న వారి పట్ల ఉదాసీనత చూపడం ద్వారా పురపాలిక రాబడికి భారీ గండి పడుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఐటీ అధికారుల ఆరా: ఎర్రగుంట్ల కేంద్రంగా అనేక ప్రాంతాలకు ప్రతి ఏటా సరఫరా అవుతున్న గణేషుడి విగ్రహాల వ్యాపార అంశంపై వాణిజ్య పన్నుల శాఖ అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం. ఈ మేరకు వారు ఇక్కడి విగ్రహాల తయారీ వ్యక్తికి సంబంధించిన ఆదాయ మార్గాలు, విగ్రహాల అమ్మకం ద్వారా రాబడిపై క్షేత్రస్థాయిలో వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. పూర్తిస్థాయి సమాచారం సేకరించిన పిదప ఐటీ శాఖ చర్యలకు ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

న్యాయవాదులపై పోలీసుల దురుసు ప్రవర్తన సమంజసం కాదు

విశాలాంధ్ర-కడప రూరల్ : న్యాయవాదుల పట్ల పోలీసుల దురుసు ప్రవర్తన సమంజసం కాదని కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులు జివి రాఘవరెడ్డి పోలీసుల తీరును తప్పు పట్టారు. బార్ అసోసియేషన్ కార్యాలయం లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడప తాలూకా పోలీసు అధికారులు, సిబ్బంది ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, న్యాయవాది విక్రమ్, పోలీసుల తీరుపై పట్ల అనుసరించిన వైఖరిని తీవ్రంగా ఖండించారు. న్యాయవాదుల పట్ల పోలీసుల తీరును నిరసిస్తూ కడప బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కుకై..అఖిలపక్షం నిరసన

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివే టీకరణ ఆపాలని అఖిల పక్షం నేతలు సిపిఐ మండల కార్యదర్శి రవి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, కాంగ్రెస్ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అన్వర్‌లు డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కడప జిల్లా పోరుమామిళ్ళ పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో నల్ల జెండాలు, నల్లరిబ్బన్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కును ప్రయివేటు పరం చేయకుండా గత 800 రోజులుగా ఉక్కు పరిశ్రమ కార్మికులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా, వామపక్ష కార్మిక సంఘాలు తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా ఆందోళన చేపట్టాల్సి వచ్చింద న్నారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, ప్రభుత్వ ఆస్తులను తమ సొంత మిత్రులకు ధారా దత్తం చేసే క్రమంలో "విశాఖ స్టీల్ పై" కూడా వారి డేగ కన్ను పడిందన్నారు. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో ఏర్పాటు చేసిన ఈ ఉక్కు పరిశ్రమ, దిన దినాభివృద్ధి చెందుతూ వేలకోట్ల రూపాయలు ప్రభుత్వానికిసంపాదించి పెడుతుందన్నారు. 2012లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ దాని ఉత్పత్తి సామర్థ్యాన్ని 3.6 మిలియన్ టన్నుల నుంచి 6.3 మిలియన్ టన్నులకు పెంచడం జరిగిందని వారు గుర్తు చేశారు. కానీ బిజెపి ప్రభుత్వం కుట్రపూరితమై నటువంటి ఆలోచన విధానాలతో , ముడీ సరుకు కొనేదానికి కూడా డబ్బు లేదు అని ఒక నెపం నెట్టి, స్టీల్ ప్లాంట్‌లో 30% ఉత్పత్తిని తగ్గించి విశాఖ స్టీల్ నష్టాల్లో ఉందని ప్రజలకు నమ్మించి తన మిత్రులకు ధారాదత్తం చేసే కుట్ర జరుగుతుందని, దీనిని వెంటనే ఆపేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కుట్రలు ఆపేంత వరకు వామపక్షాలు, ప్రజా సంఘాలు మరియు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏరియా కార్యవర్గ నాయకులు కేశవ, ఫిరోజ్, మండల నాయకులు, రమేశ్, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, వెంకటేష్, గురమ్మ, షాహిదా, గురమ్మ, ఆదెమ్మ, రామసుబ్బయ్య, కాంగ్రెస్ నాయకులు బుడిగి శ్రీను, ఇన్సాఫ్ నాయకులు చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుడిని అప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజక వర్గం లోని పుల్లంపేట మండలం జాగు వారిపల్లి గ్రామ సచి వాలయ పరిధిలోని ప్రకాష్ నగర్ కాలనీలో బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, వైసిపి నాయకులు కొల్లం గంగిరెడ్డి వికలాంగుడి అప్యాయంగా పలకరించి ఫించన్ వచ్చిందా లేదా ప్రభుత్వ పథకాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకుని వికలాం గుడిలో ఉత్సాహాన్ని నింపారు.ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి జగనన్న పథకాలకు సంబంధించిన బుక్ లెట్ అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో తాహశీల్దారు నరసింహా కుమార్, ఎండిఓ ప్రకాష్,ఎస్ఐ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే పీఏస్ ఎంసి కృష్ణయ్య, మండల కన్వీనర్ ముస్తాక్, మల్లికార్జున రెడ్డి, నరసింహారెడ్డి,భరత్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, నాగేశ్వర, పార్థసారధి,గృహ సారథులు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధి లోని రామా పురం పుణ్య క్షేత్రంలో అతి పురాతనమైన ఆలయంలో శ్రీ మహాలక్ష్మి సమేత మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమిత ద్వింకదర షణ్ముఖశర్మ సుబ్రమణ్య స్వామి మహోత్సవాలు విగ్రహాలకు ప్రత్యేక హెూమాలుతో పాటు అలంకరణ ఆలయ వేద పండితులు తెల్లవారుజామునే గోపూజ మహాగణపతి నవగ్రహ సర్పదోష స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిత్య సేవకుడు సాయినాథ్ శర్మ ఆలయ పుణ్యభూమి ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాట్లు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకుని కాయ కపురం సమర్పించారు. సాయంత్రం అఖండ దివ్య ప్రసాదం అంకురా పురం యాగశాల ప్రవేశం ఆరాధన మూల విరాట్ తీర్థప్రసాదాలు వినియోగింపు కార్యక్రమం నిర్వహించారు. మోక్ష నారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన ద్వింకదర సుబ్రమణ్య స్వాములు రామాపురం పురవీధుల్లో ఘనంగా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందే ఆలయాన్ని పలువురు అధికారులు నాయకులు దర్శించుకున్నారు.

మదరసాలో విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: నూరాని, ఖాయిద,నాజిర, కుర్ఆన్,హిఫ్జ్,ఫారసీ, దర్సె నిజామి"మౌల్వి కోర్స్"తరగతులలో చేరే విద్యార్థులకు మే 6వ తేదీ నుండి అడ్మిషన్లు ప్రారంభం అవుతాయని రాయచోటి పట్టణంలోని "దారుల్ ఉలూమ్ ఇందాదియా" మదరసా ప్రిన్సిపల్ ముఫ్తీ సయ్యద్ మాసూమ్ సాఖిబ్ సాహెబ్ తెలిపారు. బుధవారం తమ మదరసా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దారుల్ ఉలూమ్ ఇందాదియా మదరసా లో చేరిన విద్యార్థులందరికీ ఉచిత భోజన వసతి, వైద్య సదుపాయం తో పాటు హాస్టల్ వసతి కల్పిస్తామన్నారు. దీని యాత్ చదివే విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిలబస్ ప్రకారం 10వ తరగతి వరకు ఉచిత విద్యా బోధన అందించి ఓపెన్ స్కూల్ ద్వారా హై స్కూల్ పరీక్షలు వ్రాయిస్తామన్నారు. నిరుపేదలైన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచు కోవాలన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



వైద్యులు, వైద్యారోగ్య శాఖ సిబ్బంది సమన్వయంతో పని చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : గ్రామ స్థాయిలో వైద్యారోగ్య శాఖలో వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బుధవారం కలెక్టరేట్ స్పందన హాలులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.నాగరాజు తో కలిసి.. వైద్యాధికారులతో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు వైద్యాధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. వైద్య వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని.. వైద్యులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. ముఖ్యంగా గర్భిణీల ఆరోగ్య స్థితిపై సచివాలయ ఏ.ఎన్.ఎం., ఆశా వర్కర్, అంగన్వాడీ కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెండవ ప్రధాన్యతగా బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా పోషకాహార లోపం, మాల్ న్యూట్రిషన్ పిల్లలు గానీ, రక్త హీనతతో మహిళలు గానీ కనిపించకూడదన్నారు. సచివాలయ స్థాయి నుండి మండల స్థాయి వరకు కుడా వైద్య సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యాధికారులు క్రమం తప్పకుండా ప్రతిరోజు విదులకు హాజరవుతూ.. క్రింది స్థాయి సిబ్బందిని కూడా సకాలంలో విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విధులకు సరిగా హాజరవ్వని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డిప్యూటీ డిఎంహెచ్ఓలు, ప్రోగ్రాం ఆఫీసర్లు, మండల నోడల్ అధికారులు తదితర వైద్యాధికారులు పాల్గొన్నారు.

డీఎస్పీని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప డీఎస్పీ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన డి.ఎస్.పి ఎండి షరీఫ్‌ని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు విష్ణుప్రీతంరెడ్డి, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మధురెడ్డిలు కలిసి పూలబొకేలతో శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం కడప నగర పరిధిలో జరుగుతున్న అన్యాయాలను మరియు శాంతి భద్రతలను కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ రాష్ట్ర చైర్మన్ కోటపాటి లక్ష్మయ్య, మామిళ్ళ బాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ జగజ్జనని శ్రీ రేణుకా యాళ్లమాంబ తిరుణాల

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం మండలం మాచుపల్లి పెన్నానది ఒడ్డున వెలసిన శ్రీ జగజ్జనని శ్రీ రేణుకా యాళ్లమాంబ తిరుణాలను గురువారం నుంచి నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 4వ తేదీన ద్వాజారోహణ, అంకురార్పణతో ప్రారంభమై, 5వ తేదీన అమ్మవారి ఊరేగింపు, 6వ తేదీన అమ్మవారి కళ్యాణం, 7వ తేదీన అమ్మవారికి బోనాలు, 8వ తేదీన అమ్మవారి ఊరేగింపు ఉంటుందన్నారు. తిరుణాల సందర్భంగా 5,6,7,8 వ తేదీల్లో అన్నదాన కార్యక్రమాన్ని జరుగు రాజా జ్యువెలర్స్ అధినేత రాజశేఖర్ రెడ్డి నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

మాచుపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఇమ్యూనైజషన్

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం మండలంలోని మాచుపల్లి అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ఇమ్యూనైజషన్ కార్యక్రమం జరిగింది. 0-5 సంవత్సరాల వయసు గల పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, గర్భవతులకు టిటి ఇంజక్షన్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ జాస్మిన్, ఏఎన్ఎం రెడ్డి రాణి, ఎంపిహెచ్ఏ కాలేబు, ఆశా కార్యకర్త గంగా ప్రసన్న, ఆయా సునీత పాల్గొన్నారు.

టీడీపీ నాయకులపై కేసులను ఎత్తివేయాలి

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండలం నాగులగుట్టపల్లె గ్రామంలో ఓ భూమి వివాదానికి సంబంధించి టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, మరికొందరిపై బనాయించిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని టీడీపీ కడప పార్లమెంటు ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేదర రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసే ఏకైక నాయకుడు బీటెక్ రవి అని అన్నారు. అలాంటి మంచినేతపై కేవలం ప్రశ్నించినందుకు అక్రమ కేసులు పెట్టడం దుర్మార్గమన్నారు. ఇలాంటి మూర్ఖత్వపు ఆలోచనను వైసీపీ నాయకులు విడనాడాలన్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు పురాలోచించుకుని బీటెక్ రవిపై మోపిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామునాయక్, సుర శ్రీనివాసులు, ర్యార్ నాయక్, నరసింహ, గురప్పలు పాల్గొన్నారు.

ముగిసిన భాగవత సప్తాహం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురంలో గత వారం రోజులుగా నిర్వహించిన బాగవత సప్తాహం బుధవారం ముగిసింది. లోకల్యాణం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి ఆధ్యాత్మిక భావాలు అలవరచుకుని సమాజ పురోభివృద్దికి ఇటువంటి కార్యక్ర మాలో ఎంతో దోహదపడతాయని బాగవతులు ఈ సందర్భం గా తెలిపారు. సగటు మనిషి జీవన విధానం, జీవిత లక్ష్యం గురించి తెలుసుకునేందుకు కూడా భాగవత పఠనం ఎంతో ఉపకరిస్తుందన్నారు. కాగా భాగవతులకు వస్త్రదానం చేశారు.

వేంపల్లిలో తులసిరెడ్డిని కలిసిన చీకటి చార్లెస్



విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : డీసీసీ అధ్యక్ష పదవికి తానుకూడా పోటీలో వున్నానని ఒక అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఛార్లెస్ తెలిపారు. ఈ సందర్బంగా బుధవారం వేంపల్లిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. నేను పార్టీకి చేసిన సేవలను గుర్తించి నాకు అవకాశం కల్పించాలని కోరారు. అంతే కాకుండా నాకూ పార్టీలో వున్న విభాగాల సంఘాల మద్దతు వుందని, మీరు అవకాశం కల్పిస్తే పార్టీలో అందరినీ కలుపుకొని పార్టీ బలోపేతం చేస్తానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు పాలగిరి శివ, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ బాబు పాల్గొన్నారు.

మోడీ నుండి విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకుందాం..

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అమ్మకాన్ని అడ్డుకుంటాం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఏఐటీయూసీ, సిఐటియు, సిపిఐ, సిపిఎం నాయకులు హెచ్చరిక

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్రవ్యాప్తంగా ఏఐటీయూసీ, సిఐటియు, పిలుపులో భాగంగా వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసనలో భాగంగా ఏఐటీయూసీ, సిఐటియు,కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో కడప నగరంలో బిఎస్ఎన్ఎల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ దగ్గర మంగళవారం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర, సిఐటియు జిల్లా కార్యదర్శి మనోహర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్, సిఐటియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, సిపిఐ నగర కార్యదర్శి వెంకట శివ, సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, మాట్లాడుతూ దేశభక్తి పేరు చెప్పే కేంద్ర బీజేపీ ప్రభుత్వం దక్షిణ కొరియాకు చెందిన పోస్కో అదానీలకు విశాఖ స్టీల్ ప్లాంట్ ను 100 శాతం అప్పగించాలనే కుట్రకు వ్యతిరేకంగా 800 రోజుల కు పైబడి ప్లాంట్ వద్ద రిలే నిరాహార దీక్షలు, ఆందోళనలు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో బీజేపీ, వై ఎస్ ఆర్ సి పి పార్టీ లు మినహా అన్ని రాజకీయ పార్టీలు రెండుసార్లు బంద్ నిర్వహించాయి. అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానాలు చేసినా ప్రజాభిప్రాయాన్ని పెడచెవిన పెట్టడం దుర్మార్గం. స్టీల్ ప్లాంట్ గతం వరకు లాభాల్లో నడిచింది. గత సంవత్సరం కూడా రూ. 30 కోట్ల టర్నోవర్ సాధించింది. ఇటీవల కేంద్ర మంత్రి విశాఖ సందర్శించినప్పుడు స్టీల్ ప్లాంట్ అమ్మకంపై ఉదయం ఒక మాట, సాయంత్రం మరో మాట, చివరికి కేంద్ర ప్రభుత్వం అమ్మేది అమ్మేదేనని ప్రకటించడం రాష్ట్రంలో తెలుగు ప్రజల, రాజకీయ పార్టీల మరియు ప్రజా సంఘాల సుదీర్ఘ పోరాటాన్ని కేంద్రం అపహాస్యం చేయడమే. ఈ నిరంకుశ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మాలంటే దాని విలువ కట్టాలి. దాని కోసం కేంద్ర ప్రభుత్వం వేసిన కమిటీలను ప్లాంట్లోనికి రానివ్వలేదు. 20 సంవత్సరాల నుంచి కేంద్ర ప్రభుత్వాలు స్టీల్ ప్లాంట్ వాటాలు అమ్మాలని ప్రయత్నించినా ఇంత వరకూ ఒక్క శాతం కూడా అమ్మలేకపోయారంటే పోరాటమే కారణం. ముడి సరుకులు కొనడానికి డబ్బులు లేవనే పేరుతో గత 15 నెలల నుంచి బ్లాస్ట్ ఫర్నెష్ తో సహా అనేక ముఖ్య విభాగాలను కేంద్ర ప్రభుత్వం ఆపేసింది. 30శాతం పైగా ఉత్పత్తి తగ్గించింది. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కుట్ర వల్ల విశాఖ స్టీలు నష్టాల్లో ముంచింది. అందుకే నూరు శాతం ఉత్పత్తి సామర్థ్యంతో విశాఖ ఉక్కు పరిశ్రమను నడపాలని వారు డిమాండ్ చేశారు. 32 మంది బలిదానాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణకు ప్రాణ త్యాగాలకైనా తెగించి పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ సెక్రటరీ కేసు బాదుల్లా ఏఐటీయూసీ ఇలా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున రెడ్డి ఏఐటీయూసీ కడప నగర ప్రధాన కార్యదర్శి ఉద్దె.మద్దిలేటి. సిఐటియు నగర కార్యదర్శి వెంకట సుబ్బయ్య,నగర అధ్యక్షుడు చంద్రారెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మల్లికార్జున, ఏఐటీయూసీ, సిఐటియు,సిపిఐ, సిపిఎం, నాయకులు మనోహర్ రెడ్డి, సావంత్ సుధాకర్, ఓబయ్య, నాగిరెడ్డి, గంజికుంట, బ్రహ్మం, నాగరాజు,సుబ్బరాం , శ్రీనివాసులు,మాబాషా, బాలయ్య, చిన్న ఓబులేసు, పాపిరెడ్డి, నారాయణ రెడ్డి, కృష్ణ రెడ్డి, నాయుడు, నరేష్, నాగేంద్ర, ఉదయ్, పవన్, కేశవులు, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, నాయకులు నాగేంద్ర, సుబ్బరాయుడు, చైతన్య, జాన్సన్, నవీన్ కుమార్, బాలాజీ, శ్రావణ్ కుమార్,సాయితేజ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐవైఎఫ్ 64వ ఆవిర్భావ దినోత్సవం..

విశాలాంధ్ర-కడప రూరల్ : అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 63 సంవత్సరాల ఉద్యమ చరిత్ర యువతకు ఆదర్శమని, రానున్న కాలంలో యువతీ యువకులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏఐవైఎఫ్ నేతృత్వంలో సమరశీల పోరాటాలకు సమాయత్తం కావాలని ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్. వెంకట శివ, యు.మద్దిలేటి,మాజీ జిల్లా అధ్యక్షులు మల్లికార్జునలు పేర్కొన్నారు. మంగళవారం కడప నగరంలో ఏఐవైఎఫ్ 64వ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని వారు కేక్ కట్ చేసి యువతకు శుభాకాంక్షలు తెలిపారు. ఏఐవైఎఫ్ కడప నగర అధ్యక్ష, కార్యదర్శులు చైతన్య, శివ నాగేంద్రల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భగత్ సింగ్చేగువేరా ఆశయాలతో 1959 మే 3 వ తేదీన ఆవిర్భవించిన ఏఐవైఎఫ్ దేశంలోని యువతను చైతన్యవంతం చేస్తూ విద్య వైద్యం ఉపాధి హక్కుల సాధనకై పోరాటాలు చేస్తున్నదన్నారు. మతోన్మాదానికి, కాషాయ భావజాలానికి వ్యతిరేకం గా ఉద్యమించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక విధానాల పట్ల యువత చైతన్యవంతమై చదివిన చదువులకు ఉద్యోగాలు వచ్చే విధంగా పోరాటాలకు సమాయత్తం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి వలసిగాండ్ల సుబ్బరాయుడు, ఏఐవైఎఫ్ నగర నాయకులు బాబా ఫకృద్దిన్, జాన్సన్, నవీన్ కుమార్, సాయికుమార్, వరుణ్ ,శ్రావణ్ కుమార్ ,బాలాజీ, మాజీ నాయకులు మనోహర్ రెడ్డి, గంజిగుంట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఐ ఉలసయ్యను సస్పెండ్ చేసేంతవరకు ఉద్యమం ఆగదు: సీపీఐ

విశాలాంధ్ర - కమలాపురం : గత నెల 30వ తేదీన కడప నగరంలోని ఐటిఐ సర్కిల్ నందు శాంతియుతంగా సిపిఐ సిపిఎం చేపట్టి న ప్రచార బేరి కార్యక్రమాన్ని అడ్డుకొని సిపిఐ నాయకులు న్యాయవాది సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం ను అదుపులోకి తీసుకొని విచక్షణ రహితంగా పోలీస్ స్టేషన్లో చితకబాదిన తాలూకా సీఐ ఉలసయ్య ఎస్సైలు రామకృష్ణ తాహిర్‌లపై చర్యలు తీసుకునేంత వరకు ఉద్యమం ఆగదని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య, డీడీకేఎస్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పల్లా వరప్రసాద్ లు డిమాండ్ చేశారు. బుధవారం కమలా పురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పూర్తిగా అంతరించి పోయిందని పోలీసుల రాజ్యం మూడు పువ్వులు ఆరు కాయలుగా వికసిస్తుందని అన్నారు. వామపక్ష పార్టీలు చేపట్టిన ప్రచార బేరి దేశవ్యాప్తంగా జరుగుతుందని ఎక్కడ ఆటంకాలు కలిగించలేదని కేవలం కడప జిల్లా పోలీసులు మాత్రం అత్యుత్సాహం ప్రదర్శించి ఇష్టం వచ్చినట్టు వ్యవహరించడం భావ్యం కాదన్నారు. ఒకపక్క ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటూనే మరొక పక్క పోలీసులు అంటేనే అసహ్యం చెందే విధంగా వ్యవహరిస్తున్నా రన్నారు.. ఈ అంశం పైన మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేస్తున్నట్లు వారు తెలిపారు.

వైభవంగా రాములోరి కల్యాణం

విశాలాంధ్ర-లింగాల: లింగాలలో బుధవారం సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీకోదండరామస్వామి ఆలయాన్ని పునరుద్ధరించి అందులో మూడు రోజుల పాటు నూతన సీతారామలక్ష్మణ విగ్రహాలను ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చివరిరోజు ధ్వజశిఖర కలశ ప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ఠ, పెద్దమ్మతలి విగ్రహ ప్రతిష్ట సంప్రోక్షణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ముత్యాల పగడాలతో సీతారామ కల్యాణం భక్తుల నడుమ వేదపండితులు రామ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకుడు వైఎస్ అభిషేక్‌రెడ్డి, పారిశ్రామికవేత్త ఎన్ శివప్రకాష్‌రెడ్డిలు కార్యక్రమానికి హాజరయ్యారు. భక్తులు రాములోరి కల్యాణాన్ని కనులారా వీక్షించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

విధినిర్వహణలో నిర్లక్ష్యం తగదు

విశాలాంధ్ర - మైలవరం : ఉద్యోగస్తులు విధినిర్వహణలో నిర్లక్ష్యం తగదని జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం మధ్యా హ్నం మూడు గంటలకు మండల పరిధిలోని దొమ్మర నంద్యాల గ్రామ సచివాలయంలో సచివాలయం సిబ్బందితో సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ ఉద్యోగస్తులు సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. త్రాగినీటి సరఫరా మరియు పారిశుధ్యము ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆధార్ సర్వీస్లలో నిర్ణత రుసుము మాత్రమే వసులు చేయాలనీ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు డివిజన్ పంచాయతీ అధికారి విజయభాస్కర్, మండల అభివృద్ధి అధికారి రామచంద్ర రెడ్డి ,పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాల్లో విద్యా వ్యాపారం దందా

డీఈవోకు ఏఐఎస్ఎఫ్ వినతి

విశాలాంధ్ర- కడప రూరల్ : కడప డీఈఓ రాఘవ రెడ్డికి అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి జి. వలరాజు కడప జిల్లాలో విద్యాసంస్థల వద్ద అడ్మిషన్ల పేరుతో ముందస్తుగా విద్యార్థులకు టెస్టు నిర్వహించి తద్వారా పాఠశాలలలో అడ్మిషన్లు ఇస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి గుర్తింపు రద్దు చేయాలి అని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లాలో విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్ల పేరిట విద్యార్థుల తల్లిదండ్రులకు నియాన్, ఫోకస్, లియో, పేర్లతో ఎంట్రెన్స్ టెస్టులు పెట్టి విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి లక్షలాది రూపాయలు విద్య పేరిట ముందస్తు అడ్మిషన్ల పేరిట ఎంట్రన్స్‌లు పెట్టి విద్యను వ్యాపార వాణిజ్య కేంద్రంగా మార్చుతున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని గుర్తింపు రద్దు చేయాలని అన్నారు. నిబంధనలు పాటించాలని పాఠశాలపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో డీఈఓ కార్యాలయం ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. తక్షణమే ఇలాంటి చర్యలను విద్యాధికారులు గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు బి అరుణ్ ,కే శివ శంకర్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి పుత్తాతోనే సాధ్యం : టీడీపీ

విశాలాంధ్ర -చెన్నూరు : గతంలో ఎవ్వరు చేయని అభివృద్ధి 2014 నుండి 2019 లో పుత్తా నరసింహా రెడ్డి తోనే నియోజకవర్గం అభివృద్ధి చెందిందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ ఎప్పుడు జరిగిన కమలాపురం ఎమ్మెల్యే పుత్తా నరసింహా రెడ్డే అని విశ్వాసం వ్యక్తం చేశారు. స్వాతంత్రము వచ్చినప్పుడు నుండి కమలాపురం వెనుక బడిన ప్రాంతం. ఆ ప్రాంతాన్ని చంద్రబాబు నాయుడు గారి కృషి తో ఎన్నడూ లేని విదంగా అన్ని చెరువులను మరియు కాలువలను తయారు చేసి దశ దిశల సస్యశామలంతో సమక్షేమం - అభివృద్ధి చేసింది పుత్తనేనని పేర్కొన్నారు. సర్వరాయ సాగర్ ద్వారా బీడు భూములను రైతులకు వ్యవసాయ భూములుగా చేయడం, రైతులకు ట్రాక్టర్లు ఇవ్వడం కమలాపురం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఎన్నడూ లేని విదంగా అభివృద్ధి సంక్షేమం జరిగాయని, ప్రజలకు ఎల్లవేళలా పుత్తా నరసింహా రెడ్డి అందుబాటులో ఉన్నారని ఎలక్షన్ ఎప్పుడైనా కమలాపురం ఎమ్మెల్యే పుత్తా నరసింహా రెడ్డే నని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి నజీర్,మైనారిటీ జిల్లా కార్యనిర్వాక కార్యదర్శి మంజూరు అహమ్మద్, రాజంపేట అబ్దుల్ సలాం, తదితరులు పాల్గొన్నారు.

డిరసవంచలో వాలంటీర్లకు ధరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: బ్రహ్మంగారి మఠం మండలంలోని సచివాలయం పరిధిలో ఉన్న వాలంటీర్లకు రిజర్వేషన్ కేటగిరి, బీసీ ధరఖాస్తు చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 4వ తేది లోపు ఆన్‌లైన్‌లో మీసేవ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. 5, 7వ తేదిన ధరఖాస్తుల పరిశీలన ఉంటుందని, 8వ తేదిన ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, 10వ తేదిక ఎంపికైన గ్రామ వాలంటీర్లకు నియామకపత్రం అందచేశారు. 11వ తేదిన శిక్షణ అనంతరం వాలంటీర్లు విధుల్లో చేరుతారని ఆయన తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో మండల పరిషత్ కార్యాలయంలో హాజరుకావాలని ఆయన తెలిపారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగ విజయోత్సవం

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉద్యోగ విజయోత్సవం కార్యక్రమాన్ని ఆ కళాశా లకు చెందిన ప్రిన్సిపల్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటును నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సంబంధిత వారితో డిపార్ట్మెంట్ ఆహ్వానం మేరకు కమలాపురం తాసిల్దార్ ఎంవి నారాయణరెడ్డి, నగర మున్సిపల్ చైర్పర్సన్ మూపూరి మేరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందున చివరి సంవత్సరం అభ్యసించిన విద్యార్థులందరికీ జాబ్ మేళా ద్వారా ఉపాధి ఎంపికయ్యారన్నారు ఉద్యోగులకు ఎంపికైన నియమక పత్రాలను ముఖ్య అతిథులు చేతుల మీదుగా అందజేశారు. అంతకుముందే ఆ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ప్లేస్మెంట్ నిర్వహించిందన్నారు. స్థానిక పరిశ్రమలలో పెద్ద ఎత్తున ఉద్యోగం కల్పించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ పట్టణ సచివాల కన్వీనర్ రాజోలు నిఖిల్ రెడ్డి, కళాశాల సీనియర్ అధ్యాపకులు బి.రామకృష్ణారెడ్డి, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మార్కెట్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి : టీడీపీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని శివాలయం ఎదురుగా నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కూరగాయల మార్కెట్‌ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు ప్రారంభోత్సవం చేశారని గుర్తుచేశారు. మార్కెట్ నిర్మాణం టెండర్ విశయంలో రూ.4.47కోట్లు ఎక్కువ శాతం కోడ్ చేశారని, ఇది ప్రొద్దుటూరు జనరల్ ఫండ్ నిధుల ద్వారా నిధులు విడుదల చేసి ప్రజలు కట్టే పన్నులకు సంబంధించిన నిధులు కాంట్రాక్టర్‌కు దోచిపెట్టడమే అన్నారు. మార్కెట్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని లేనిపక్షంలో అధికారులపై విజిలెన్స్ శాఖకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను విరమించుకోవాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: విశాఖ ఉక్కు పరిశ్రమను దక్షిణ కొరి యా పోస్కో కంపెనీకి, ఆదానీ కంపెనీకి అమ్మేయడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చూస్తున్నదని అందుకు టెండర్లు కూడ ఇవ్వడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కార్మికసంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపులో భాగంగా పట్టణంలోని వాసవిసర్కిల్ నందు ఏఐటీయూసీ, సీఐటీయూ, టీఎన్‌టీయూసీ, ఐఎన్‌టీయూ సీల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఎన్నో బలిదానాలతో నిర్మితమైందని, రాష్ట్రానికి గుండెకాయ వంటి ఏకైక పరిశ్రమ విశాఖ పరిశ్రమ అన్నారు. ఈ ఆందోళనలో సీఐటీయూ కార్యదర్శి సత్యనారాయణ ,ఏఐటీయూసీ పట్టణనాయకులు వై.హరి,టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు కుతుబుద్దీన్ , మద్దిలేటి, నిర్మల, సీఐటీయూ నాయకులు సాల్మన్, ఓబయ్య, సురేష్, ఐఎన్‌టీయూసీ అసెంబ్లీ ఇంచార్జ్ కొండయ్య పాల్గొన్నారు.

జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి:డీవైఎఫ్ఐ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ఈనెల 6, 7వ తేదిన రెండు రోజుల పాటు బద్వేల్ పట్టణంలో డీవైఎఫ్ఐ యువజన సంఘం జిల్లా స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతున్నాయని, వాటిని జయప్రదం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బ నరసింహులు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్‌లో జరిగే రాజకీయ శిక్షణా తరుగలకు జిల్లావ్యాప్తంగా ఉన్న డీవైఎఫ్ఐ నాయకత్వం హాజరౌతారని, అలాగే రాష్ట్ర నాయకులు కూడ హాజరు అవుతారని అన్నారు. ముఖ్యంగ ఈ శిక్షణ తరగతులలో నిరుద్యోగ సమస్యల పై భవిశ్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరుగుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీలు మరిచి గాలికి వదిలేశా యని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చెక్కకేశవ, వెంకటేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - వల్లూరు : శ్రీ కోదండ రామ స్వామి దశమ వార్షికో త్సవ కార్యక్రమంలో భాగంగా రామాలయం నందు ఉదయం నుంచి ప్రత్యేక పూజలు అభిషేక నిర్వహించారు. బుధవారం వల్లూరు ఉన్నత పాఠశాల వద్ద వెలిసిన కోదండరామ స్వామి దశమ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

వైభవంగా బండలాగుడు పోటీలు: శ్రీ కోదండరామ స్వామి దశమ వార్షికోత్సవం సందర్భంగా వల్లూరు ఉన్నత పాఠశాల నందు ఆరుపండ్ల వృషభ రాజులకు బండలాగుడు పోటీలు నిర్వహించారు. బుధవారం ఆలయ నిర్వహకుడు గుర్రంపాటి విశ్వనాథరెడ్డి బండలాగుడు పోటీల్లో ప్రారంభించారు. బండలాగుడు పోటీల్లో ఖాదర్ ఖాన్ కోటాలు భావన శ్రీ వృషభ రాజులు మొదటి బహుమతి రూ 30000, రెండవ బహుమతి తూవ చంద్ర నాగయ్య పల్లె గ్రామం ప్రొద్దుటూరు రూ 25000 మూడో బహుమతి బి రాజేశ్వరి సరస్వతి పేట మైదుకూరు రూ.20000, నాలుగో బహుమతి శంకర్ రెడ్డి చిన్ననాగిరెడ్డిపల్లి 15000, ఐదవ బహుమతి మాదం సంపత్ కుమార్ కల్లూరు గ్రామం రూ.10000, ఆరవ బహుమతి మల్లికార్జునరెడ్డి వల్లూరు మండలం సీతోర్ పల్లి రూ 8000 బహుమతులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఐ. వెంకటసుబ్బారెడ్డి, కే. సురేష్ కుమార్ రెడ్డి, డి. భాస్కర్ రెడ్డి, ఎల్.పుల్లారెడ్డి, ఎస్. బాల్ లింగాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

విశాలాంధ్ర-లింగాల: గృహ నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి మల్లికార్జున అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గృహనిర్మాణ పథకం అమలుపై అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గృహ నిర్మాణం చేపట్టిందన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి లబ్దిదారులతో సమన్వయం చేసుకుని గృహాలు పూర్తయ్యేలా చకృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సురేంద్రనాథ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



ఘనంగా ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె అఖిలభారత యువజన సంఘం మండల అధ్యక్షులు ఏకిల అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో సుండుపల్లి మండల కేంద్రంలో బుధవారం ఏఐవైఎఫ్ 64వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఏకల అరుణ్ మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు అవకాశాలు కల్పించకపోవడం ఎంతో దౌర్భాగ్యమని, విశాఖ ఉక్కు పరిశ్రమను నేడు కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసి యువతకు మరియు కార్మికులకు అన్యాయం చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని మార్చుకుని విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా సుండుపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ లేక యువత ఎంతో ఇబ్బంది పడుతున్నారని వెంటనే ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల ఉపాధ్యక్షులు మద్దికరి నవీన్, ప్రధాన కార్యదర్శి, జ్ఞానేందర్, కార్యవర్గ సభ్యులు హరి, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వెంటనే ఆపాలి

వామపక్షాల ఆధ్వర్యంలో రాస్తారోకో

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ వామపక్ష కార్మిక ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర పిలుపులో భాగంగా వామపక్షాలైన సిపిఐ సిపిఎం, కార్మిక సంఘాలు ఏఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో రాయచోటి నేతాజీ సర్కిల్ సెంటర్లో రాస్తారోకో చేయటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ నాగ సుబ్బారెడ్డి సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబుల్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వెంటనే ఆపాలని లేకపోతే ప్రత్యక్ష ఉద్యమాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను స్తంభింప చేస్తామని, రాబోవు కాలంలో అన్ని రాజకీయ పార్టీలు అన్ని ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు కలిసి వచ్చే లౌకిక శక్తుల తో భవిష్యత్తులో విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడుకుంటామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అందర్నీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని దీనికి ప్రజలందరూ కలిసి రావాలని ఆయన పిలుపు ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు బలిదానాలతో స్థాపించినటువంటి ఉక్కు కర్మాగారాన్ని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వంప్రైవేటీకరణకు పూనుకుంటున్నది. ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసన వ్యక్తం చేసేటువంటి హక్కును హరించి వేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను తీవ్రంగా వ్యతిరేకిస్తా ఉన్నామన్నారు..జిల్లా వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ నాయకులను, ప్రజాసంఘాల నాయకులను ముందస్తుగా గృహనిర్బంధాలు చేయడం అరెస్టులు చేయడం వామపక్షాల తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లాకార్యదర్శి పి ఎల్ నరసింహులు, సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, బీఎస్పీ నాయకులు యుగంధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్న కృష్ణ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామానుజులు, ఎంహెచ్పీఎస్ నాయకులు సగీర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రంగారెడ్డి, దళిత కుల పోరాట సమితి నాయకులు సుధీర్ కుమార్, గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు విశ్వనాథ నాయక్, ఏ ఐ టి యు సి పట్టణ కార్యదర్శి పుల్లయ్య, గిరిజన సంఘం నాయకులు అశోక్, సిపిఎం నాయకులు బసిరెడ్డి, రామచంద్ర, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహ ప్రవేశ వేడుకల్లో ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంబేపల్లె మండలం గుట్టికుంట్ల గ్రామం ఎగువ రాచపల్లె కు రాజేంద్ర రాజు కు చెందిన నూతన గృహ ప్రవేశ వేడుకలలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ లు దండు నాగభూషన్ రెడ్డి , రఘునాథ రెడ్డి,ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి, శివారెడ్డి (చిట్టి), అశోక్ రాజు, జనార్దన, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యర్రప్పగారి నూతన గృహప్రవేశ వేడుకల్లో సుగవాసి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: బుదవారం ఉదయం రాయచోటి పట్టణం బాలాజి నగర్ కొత్తపేట రోడ్డులో యర్రప్పగారి రమణారెడ్డి గారి నూతన గృహప్రవేశ వేడుకల్లో మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు, రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన గృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం యజమానులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

నూతన తహసీల్దార్ ప్రదీప్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరు నూతన తహసీల్దార్ గా బాధ్యత లు చేపట్టిన ప్రదీప్ కు బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోదేశ వల్లి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమం లో బిస్మిల్లా ఆటో యూనియన్ పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు ఖాసీం సాహెబ్, సభ్యులు వెంకటేష్, రాజేంద్ర, రాజు, శివనాయక్, వెంకటరమణ, సహదేవ, హరిబాబు, కేవి.సుబ్బయ్య మాధర్ నాగరాజా,తదితర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

రామసముద్రం ఎస్ఐగా చంద్రశేఖర్

విశాలాంధ్ర - రామసముద్రం : రామసముద్రం మండలం నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా చంద్రశేఖర్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై రవీంద్రబాబు బదిలీపై పిటిఎం మండలానికి వెళ్లారు నూతన ఎస్సై చంద్ర శేఖర్ మాట్లాడు తూ గతంలో మదనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్లో పనిచేసి బదిలిపై రామసముద్రం మండలానికి వచ్చి నట్లు తెలిపారు. అలాగే మండలంలో శాంతిభద్ర తలకు కల్పన కు కృషి చేస్తానని, క్రైమ్ రేట్ తగ్గిస్తానని ప్రజలకు అందు బాటులో ఉంటానని తెలిపారు. అందు కు ప్రజలు ప్రజాప్రతి నిధులు సహకరించాలని అన్నారు.

ఎంపీ నిధులతో సర్పంచ్‌కు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-గుర్రంకొండ: మండలంలోని కంద్రిక సర్పంచ్ రోనక్ భాష గత రెండు నెలల క్రితం ద్విచక్ర ప్రమాదంలో గాయాలు కావడంతో ఇంటికే పరిమితమయ్యారు. ఎంపీ మిథున్ రెడ్డి ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి స్వయానా పరామర్శించారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకున్న ఎంపీ మిథున్ రెడ్డి 75 వేల ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ రోనాక్ భాషా కు పంపడంతో బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారులు యోగేంద్ర జడ్పిటిసి ముక్తియార్ సమ్రీన్ సర్పంచ్ రోనాక్ అందించారు . మాజీ సర్పంచ్ జగన్నా తదితరులు పాల్గొన్నారు.

నేడు నరసింహస్వామి కళ్యాణం

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని పాటూరు పంచాయితీలోని ఎర్రిపాపయ్యగారిపల్లె నందు వెలసిన కాసాలగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం గురువారం వైభవంగా జరగనున్నట్లు కార్యనిర్వాహకులు తెలిపారు. ఉదయం 10 గంటల 40 నిమిషాలకు స్వామి వారి తంతు ప్రారంభమవుతుందని తెలిపారు. భక్తాదులు విరివిగా పాల్గొని కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యనిర్వాహకులు కోరారు.

ఎస్‌జెడబ్ల్యుహెచ్ఆర్‌సి అన్నమయ్య జిల్లా మహిళా విభాగం చైర్పర్సన్‌గా వాణి నియామకం

విశాలాంధ్ర -రాజంపేట: సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ అన్నమయ్య జిల్లా మహిళా విభాగం చైర్పర్సన్‌గా డి. వాణిని అధికారికంగా నియమించడం జరిగిందని నేషనల్ బోర్డు కమిటీ డైరెక్టర్ కె. రవి బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రవి బాబు మాట్లాడుతూ జాతీయ చైర్మన్ డా.కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ నడుచు కోవాలని, మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయాలని సూచించారు. అన్నమయ్య జిల్లాలోని మహిళా హక్కుల సమస్యలు, వాటి పరిస్కారం కోసం తాను కృషి చేయాలని సూచించారు. వాణి మాట్లాడుతూ తన మీద నమ్మకం పెట్టుకొని తనకు ఇంతటి గొప్ప భాద్యతలు అప్పగించిన జాతీయ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన రాజ్యాంగ ఫలాలను అందరికీ దక్కేలా కృషి చేస్తానని అన్నారు. జిల్లాలో మానవ హక్కుల పరిరక్షణ కోసం, డా. బి. ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన కోసం, రాజ్యాంగ ఫలాలు, హక్కులు అందరికీ దక్కేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం అందరూ సమానులే అని ఎటువంటి కుల, మత, లింగ, రాజకీయ వివక్ష లేకుండా అందరికీ సమన్యాయం జరిగేలా ఎస్. జె. డబ్ల్యు. హెచ్. ఆర్. సి ద్వారా కృషి చేస్తానని తెలిపారు. సౌత్ ఇండియా చైర్మన్ ఎం.డి నజీముద్దీన్, సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ చైర్మన్ డా.హనుమ గౌడ్, స్టేట్ కమిటీ మెంబర్స్ కి, మిగతా సభ్యులకు అందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలుపుతున్నానని వాణి అన్నారు.

బిజెపి ప్రభుత్వమే దేశానికి ప్రమాదకరం: సీపీఐ

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకై కార్మిక సంఘాలు కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో స్థానిక పోస్ట్ ఆఫీస్ ఎదురుగా రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ సిపిఎం ఏఐటీయూసీ సిఐటియు నాయకులు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయకూడదని, ప్రభుత్వమే గనులను కేటాయించి,ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం కొనసాగుతున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మాత్రం స్పందించిన పరిస్థితి లేదన్నారు. మోడీ ఈ దేశ సంపదను ప్రభుత్వ రంగాన్ని నడి రోడ్లు పైన తూకంమేసి అమ్ముతున్నారని,బ్రిటీష్ ప్రభుత్వం కన్నా బిజెపి ప్రభుత్వమే దేశానికి ప్రమాదకరమన్నారు. దేశానికి మోడీ,రాష్ట్రానికి జగన్ ప్రమాదకరంగా మారారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం ఏఐటియుసి సిఐటియు నాయకులు కృష్ణప్ప మురళి శర్మ ప్రభాకర్ రెడ్డి తిరుమల దేవా రెడ్డప్ప మస్తాన్ శోభ అనసూయ రమణ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్దాలకల నెరవేర్చిన ఎంపీ, ఎమ్మెల్యేకు ధన్యవాదాలు

విశాలాంధ్ర-మదనపల్లి: బిటి కళాశాల దశాబ్దాల కల నేరవేర్చిన ఎంపీ, ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలుపుతున్నామని ప్రజాశాంతి పార్టీ జిల్లా కన్వీనర్ మదినీ భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం ఆపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా ఎంపీ మిథున్ రెడ్డి,ఎమ్మెల్యే నవాజ్ భాష. బిటి కళాశాల యూనివర్సిటీ చేయడం. గొప్ప విషయమన్నారు. అలాగే మదనపల్లెలో ఎన్నో దశాబ్ద కాలంగా బిటికళాశాలను డాక్టర్ అనిబిసెంట్ యూనివర్సిటీగా చేయాలని గతంలో తమపార్టీ తరఫున అనేక ఉద్యమాలు చేశామన్నారు. మదనపల్లి బీసీ కళాశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎంపీ,మిథున్ రెడ్డి ఎమ్మెల్యే నవాజ్ బాషా, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితో చెప్పి ప్రభుత్వ కళాశాల గా గుర్తించి నేడుయూనివర్సిటీగా చేయడానికి ముఖ్యమంత్రి సైతం సానుకూలంగా స్పందించడంతో మదనపల్లి ప్రజల తరఫున కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను. త్వరలో యూనివర్సిటీ ని చేసి అధ్యాపకులను కూడా ఏర్పాటు చేసి తరగతులు లను నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రజాశాంతి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ ఆపాలి: సీపీఐ

విశాలాంధ్ర-చిట్వేలి : విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మణి, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ ఓబిలి పెంచలయ్య, సిపిఐ చిట్వేల్ మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్ వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో, ప్రయివేటీకరణను ఆపేంతవరకూ ఉద్యమం ఆగదని సీపీఐ, సిపిఎం పార్టీలు స్పష్టం చేశాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ చిట్వేల్ మండల సహాయ కార్యదర్శి సామా గంగయ్య, ఆటో యూనియన్ మండల అధ్యక్షులు. వెంకటేష్, సీఐటీయూ మండల అధ్యక్షులు నాని, చిన్న, ఏఐటీయూసీ లక్ష్మీనారాయణ, పెంచలయ్య, సుధా, సాయి, గంగాధర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నిర్బంధాలతో విశాఖ ఉక్కు ఉద్యమాన్ని ఆపలేరు : సీపీఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పోలీసులు నిర్బంధాలతో విశాఖ ఉక్కు ఉద్యమాన్ని ఆపలేరని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య ప్రభుత్వాన్ని, పోలీసులను హెచ్చరించారు.రాస్తారోకో విరమించాలని పోలీసులు పలుమార్లు చేసిన విజ్ఞప్తిని ఏ మాత్రం లెక్క చేయకుండా టోల్ గేట్ వద్ద వామపక్షాలు జాతీయ రహదారిపై బైఠాయించారు.నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య రోడ్డు పైన పడుకుని నిరసన తెలిపారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటీకరణ ఆపాలని రాష్ట్ర వామ పక్షాలు ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం ఉదయం టోల్ గేట్ వద్ద వామపక్షాలు చేపట్టిన రాస్తారోకోలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ శాంతి యుతంగా చేపట్టిన రాస్తారోకో ను పోలీసులు విచ్ఛిన్నం చేయడం తగదన్నారు. కార్యకర్తలను, నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని ఆంగ్లేయుల పాలన గుర్తుకు తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడూరు సిపిఐ మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కేశం ప్రసాద్, డిహెచ్ పిఎస్ అన్నమయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు,సిపిఐ మండల సహాయ కార్యదర్శి గంగాపూరి సుధాకర్, స్వచ్ఛ భారత్ కార్మిక సంఘం మండల కార్యదర్శి దాసరి జయచంద్ర, గంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు రాస్తారోకో లో పాల్గొన్నారు.

రోగులకు అన్నదానం

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: స్థానిక ప్రభుత్వాసు పత్రి నందు హెల్పిం గ్ హాండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు అన్నం పొట్లాలు పంపిణీ చేసినట్లు అధ్యక్షులు వెంకటరమణ, గౌరవ సలహాదారులు శశిధర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంజన్ కుమార్ ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. హెల్పింగ్ హాండ్స్ యూత్ క్లబ్బుకు సహాయ సహకారాలు అందిస్తున్న సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో హెల్పింగ్ హాండ్స్ యూత్ క్లబ్ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సంతోష్, మహేష్, జ్యోతిష్ పాల్గొన్నారు.

తపశ్య స్కూల్ నిబంధనలకు లోబడి విర్వహిస్తున్నాం
- తపశ్య స్కూల్ చేర్మెన్ శ్రీవతి రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు,: పీలేరుమండలంలోని స్థానికి దొడ్డిపల్లి పంచాయితీ జి.వి.ఆర్ నగర్ లో నిర్వహించబోతున్న తపశ్య స్కూల్ అన్ని విధాలుగా ఓపనింగ్ పర్మిషన్ అర్ జేడీ (ప్రాంతీయ సంచాలకులు కడప) పొంది ఉందని తపశ్య స్కూల్ చేర్మెన్ శ్రీవతి రెడ్డి తెలిపారు.అయితే స్థానికంగా గల కొన్ని దుష్టశక్తులు ముఖ్యంగా భామప్రకాశ్ అనే వ్యక్తి ఏదో ఒక డిబిఎస్ఎఫ్ అనే ఆర్గనైజేషన్ పేరుతో తప్పుడు ప్రకటనలు ఇస్తూ తన స్వప్రయోజనాలు: కొరకు తమ సంస్థ విద్యార్థులను, తల్లిదండ్రులను తప్పుడు సంకేతాలు ఇచ్చేవిదంగా ప్రవర్తిస్తున్నాడని తెలిపారు. ఈ విషయమై తమ పాఠశాల యాజమాన్యం స్థానిక మండల విద్యశాఖధికారి బాలాజీ నాయక్ , స్థానిక సీఐ,అన్నమయ్య జిల్లా ఎస్ పి వారికి పిర్యాదు చేశామని తెలిపారు. తల్లిదండ్రులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు ఈ విషయాన్ని గమనించి తప్పుడు ప్రకటనలకు మోసపోవద్దని విన్నవించమని తపశ్య స్కూల్ చేర్మెన్ శ్రీవతి రెడ్డి తెలిపారు.

ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 2022-23 అకడమిక్ విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు కళాశాలలో ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ వై.నరసింహమూర్తి పాత్రికేయులకు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ ఫెయిల్ అయిన విద్యార్థులు ప్రత్యేక క్లాసులను సద్వినియోగం చేసుకుని ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ క్లాసులు మే నెల 22 తేదీ వరకు కొనసాగుతాయన్నారు. ప్రత్యేక క్లాసులు ప్రభుత్వ కళాశాలలో చదివిన విద్యార్థులకు మాత్రమే అన్నారు.

చౌడేశ్వరి దేవి నూతన విగ్రహ ప్రతిష్ట లో ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: దేవ పట్ల గ్రామం చెరువు ముందర కొత్తపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ చౌడేశ్వరి దేవి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో టీటీడీ మాజీ బోర్డు నెంబర్ సుగవాస ప్రసాద్ బాబు పాల్గొని పూజలు నిర్వహించారు .గ్రామస్తుల ఆహ్వానం మేరకు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు .ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అఖిలభారత తొగట వీర క్షత్రియుల కుల గురువు శ్రీశ్రీశ్రీ జ్ఞానానంద గిరి స్వామి ని కలిసి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యువరాజ్ నాయుడు, శివ ,వెంకటరత్నం, చంద్రబాబు, ధనుంజయ, వెంకటరమణ, రామిశెట్టి రామచంద్ర, నాగులు, మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవి ,ప్రసాద్, ముత్తుకూరు రఫీ ,వాసు తదితరులు పాల్గొన్నారు.

నల్లగంగమ్మ తల్లి తిరుణాలకు రావాలని ప్రముఖులకు ఆహ్వానం

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: తిరుణాల నిర్వహణతో సంబేపల్లె శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయ ప్రాశస్త్యం దశ దిశలా వ్యాప్తి చెందాలని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష, ఎస్ పి గంగాధర్ రావులు అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని రాయచోటిలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష, ఎస్ పి గంగాధర్ రావులను వారి వారి కార్యాలయాలలో ఆలయ ఈఓ కొండారెడ్డి, సర్పంచ్ అంచల రామచంద్రలు కలిశారు.మే నెల 5 న శుక్రవారం నాడు జరగనున్న తిరుణాలలో పాల్గొనాలని ఆహ్వానిం చారు. తిరుణాల నిర్వహణ ఏర్పాట్లపైన చర్చించారు. దాతలు, భక్తుల సమిష్టి కృషితో తిరుణాలను విజయవంతం చేద్దామని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష, ఎస్ పి గంగాధర్ రావులు పేర్కొన్నారు.

క్రమ శిక్షణతో విద్య అభ్యసిస్తేనే విజయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర,- పీలేరు:- క్రమ శిక్షణతో కూడిన విద్య అభ్యసిస్తే కచ్చితంగా విజేతలు అవుతారని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. స్థానిక పాలిటెక్నిక్ కళాశాల నందు క్యాంపస్ సెలక్షన్ ద్వారా ఎన్నికైనటువంటి విద్యార్థులకు నియామక పత్రాలు అందించే కార్యక్రమం మరియు నూతన కంప్యూటర్ లు ప్రారంభోత్సవం కార్యక్రమా నిర్వహణకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భంగా విద్యార్థులకు ఉద్యోగ నియమా పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని అప్పు డే విద్యార్థులు ఉన్నత శిఖరాన్ని ఎదుగుతారని తన అనుకున్న గమ్యేస్తానని చేరుకోవాలంటే విద్య మీద ధ్యాస ఉంచి ఇతర పనులకు ప్రాముఖ్యత ఇవ్వకుండా విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని తెలిపారు. అనంతరం నూతన కంప్యూటర్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం అత్యధిక మార్కులు సాధించి నటువంటి విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ ను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు , ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్, జడ్పిటిసి కాకర్ల పద్మజ లోకవర్ధన్, ఎంపీడీవో గంగయ్య యాదవ్, తాసిల్దార్ భాగ్యలత మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, నాయకులు రెడ్డప్ప, రత్న శేఖర్ రెడ్డి శివాజీ, మైనార్టీ యువ నాయకులు వేంపల్లి ఫయాజ్ వేంపల్లి బావాజీ, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సమస్య పరిష్కారమయ్యే వరకు ఉద్యమం ఆగదు

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : అనంతపురం గంగమ్మ దేవస్థానం ఆస్తులు అక్రమాలు సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమం ఆగదని గంగమ్మ తల్లి ఆస్తులు పరిరక్షణ సమితి కన్వీనర్ కొండూరు వెంకటరామరాజు, కో కన్వీనర్ చెంచర్ల ఆంజనేయులు, వీహెచ్‌పీ ప్రఖండ అధ్యక్షులు అంజిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయ ఎదుట చేపట్టిన ధర్నాకు రెండోవ రోజు బుధవారం ధర్నా కొనసాగింది. ఈ సందర్భంగా అనంతపురం గంగమ్మ తల్లి ఆస్తులు భూములను కాపాడుకోవడం కొరకు నిరసన నిరాహార దీక్షలు చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమానికి సమితి సభ్యులు తిరుపతి శ్రీరాములు, ఈశ్వరయ్య, వెంకటరమణ, శంకరప్ప, రామయ్య, ఆలయ పూజారులు సెల్లు గంగయ్య, చంద్రబాబు, లక్కిరెడ్డిపల్లె బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి కోలకుంట కృష్ణయ్య, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జానం బాలాజీ యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మాదా రమేష్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుడుముల రామచంద్రారెడ్డి, గాలివీడు మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు పట్టా రామకృష్ణారెడ్డి, బత్తల హరిబాబు, బిజెపి సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, ఇతర మండల గంగమ్మ భక్తులు కార్మికులు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ ఆలయ భూముల పరిరక్షించి గంగమ్మ తల్లి గుడి చుట్టూ ఉన్న ప్రభుత్వ మరియు ఎండోమెంట్ భూములను ముఖ్యంగా గుడికి ఎదురుగా ఉన్న అనంతపురం గ్రామ సర్వేనెంబర్ 300 నందు నున్న ఐదు ఎకరాల మూడు సెంట్లు ప్రస్తాపూర్ భూమిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకొని వారు నిర్మించుకున్న అక్రమ నిర్మాణాలు వెంటనే తొలగించి ఆ భూమిని గంగమ్మ దేవస్థానమునకు అప్పజెప్పకపోతే ఈ దీక్షను గంగమ్మ భక్తులను చైతన్యపరిచి ఉధృతం చేస్తామన్నారు.

కార్గో సర్వీస్ ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర -సుండుపల్లె : ఏపీఎస్ ఆర్టీసీ కార్గో సర్వీస్ సర్వీస్‌ను సద్వినియోగం చేసుకోవాలని రాజంపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి మండల ప్రజలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో ఏపీఎస్ ఆర్టీసీ కొరియర్ సర్వీస్ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజల అవసరాలను గుర్తించి ఏపీఎస్ ఆర్టీసీ మన మారుమూల మండల కేంద్రంలో నెలకొల్పడం సంతోషదాయకమని ఈ సర్వీసును మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చౌక ధరలతో పార్సెల్ సర్వీసులను అందుబాటులోకి తీసుకురావడం ఎక్కడికైనా దూరంగాలకు చేరవేయాలి అన్న సమయంలో సర్వీస్ ఎంతగానో ఉపయోగపడు తుందని అభిప్రాయపడ్డారు. ఒకసారి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బహిరంగ ప్రకటన

నా కక్షిదారులు టి.మహేశ్వరి భర్త ఎన్.జోషువా కోటపల్లి, చిత్తూరు జిల్లా వారి సూచనలు మేరకు తెలియజేయడమేమనగా నా కక్షిదారుల యొక్క దస్తావేజు నెంబర్లు 2752/2010 మరియు 1871 / 2007 దారపోయినదని సదరు పత్రం విషయమై సంబంధిత పోలీస్‌స్టేషన్ వారు నాన్ ట్రేసబుల్ సర్టిఫికెట్ కూడా జారీ చేసియున్నారు. సదరు పత్రము ఎవరికైనా దొరికిన యెడల ఈ దిగువ తెలిపిన చిరునామా కు తెలియజేయు గలరు.

SCHEDULE: Chittoor District, Piler Sub District, Mandal and Village Panchayath,Ward No.1, Kotapalli Residential Area, Sy.no.512/1, 511/2 bounded on East: site sold by Y.Venkata ramana Reddy, West Site Sold by Y.Narasimha Reddy, North: Land of G.Krishna Reddy. South: 15 ft wide Road, Measuring east to west : 20fts, North to South : 39 ft Admeasuring 86.66 sq.yds

మావిళ్ళ హరీష్, అడ్వకేట్,
తిరుపతి, సెల్: 9949995779

ఏఐవైఎఫ్ 64 వ వార్షికోత్సవం విజయవంతం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లాలోని రాయచోటి కేంద్రం లో శ్రీనివాస ఐ టీ ఐ ఆవరణలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) ఆధ్వర్యంలో 64 వ వార్షికో త్స వం విజయ వంతం అయినట్లు అన్నమయ్య జిల్లా కార్యదర్శి జక్కల వెంకటేష్ తెలియజేశారు. ఈ వార్షికోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా... వుమ్మడి కడప జిల్లా ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు గా పనిచేసి.. ప్రస్తుతం అన్నమయ్య జిల్లా రాయచోటి సీ పీ ఐ ఏరియా కార్యదర్శి గా పనిచేస్తున్న సిద్ధి గాళ్ళ శ్రీనివాసులు గారు హాజరై పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఏ ఐ వై ఎఫ్ 1959 మే 3 న ఢిల్లీ లో ఆవిర్భవించిందని ... ఈ 64 సంవత్సరాలలో ఎన్నో అలుపెరుగని పోరాటాలు చేసి విజయం సాధించిన ఘనత ఒక ఆల్ ఇండియా యూత్ పెడ రే షన్ కే దక్కుతుందని వారు అన్నారు. యువత ఉద్యోగాలు లేక నిస్సహాయ స్థితిలో ఉన్నారని, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ లను అమలు చేసి..నిరుద్యోగులను ఆదుకోవాలని వారు అన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న నరేంద్రమోడీ గారు, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పి న జగన్ మోహన్ రెడ్డి గారు.. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే దిశగా అడుగులు వేయక పోతే... రానున్న ఎన్నికల్లో మీ పదవులకు సమాధులు కడతారని వారు హెచ్చరించారు. అనంతరం.. ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కల వెంకటేష్ మాట్లాడు తు... ఉద్యోగాలు లేక యువత చెడు అలవాట్లకు బానిసలు అవుతున్నారని, దేశ భవిష్యత్ కు పునాది రాళ్ళు గా వుండాల్సిన యువత నేడు మద్యం, జూదం లాంటి మత్తులో మునిగి.. తన యువ శక్తిని నిర్వీర్యం చేసుకొంటున్న తీరు చాలా బాధాకరం అన్నారు. పాలకులు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి, నిరుద్యోగతను రూపు మాపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ నాయకు లు చలపతి తో పాటూ.. ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు లవకుమార్ పాల్గొన్నారు.

ప్రణాళిక బద్ధంగా హద్దురాళ్ళు నాటే ప్రక్రియను పూర్తి చేయాలి

- కలెక్టర్ గిరీషా పిఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ఈ నెల ఏడులోగా ప్రణాళిక బద్ధంగా హద్దురాళ్ళు నాటే ప్రక్రియను పూర్తి చేయాలని సర్వేయర్లను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. బుధవారం అన్నమయ్య జిల్లా కేంద్రం, రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ లో జగనన్న భూహక్కు- భూరక్ష పథకంలో భాగంగా హద్దురాళ్ళు పాతే అంశంపై సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సర్వే పూర్తి అయిన గ్రామాలలో హద్దురాళ్లను తప్పనిసరిగా పాతించాలని సర్వేయర్లకు సూచించారు. వంద మీటర్లకు హద్దురాయి నాటాలన్నారు. ఇంకా ఎక్కడ అవసరం ఉందో ఆ వివరాలు పంపాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సత్యనారాయణ, సర్వే శాఖ ఏడి జయరాజ్, సర్వేయర్ లు, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది పై దాడి చేసిన కడప పట్టణ సి.ఐ , ఎస్.ఐ ను సస్పెండ్ చేయాలి

- రాయచోటి కోర్టు విధులు బహిష్కరించి నిరసన చేపట్టిన న్యాయవాదులు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: న్యాయవాది సుబ్రహ్మణ్యం ను అక్రమంగా అరెస్టు చేసి దాడి చేసిన కడప పట్టణ సిఐ , ఎస్ఐ లు రామకృష్ణ తాహిర్ లను తక్షణ సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని రాయచోటి బార్ సోసియేషన్ న్యాయవాదులు బుధవారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాయచోటి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉదయగిరి రామాంజనేయులు మాట్లాడుతూ కడప పట్టణ ఎస్సై లు రామకృష్ణ తాహిర్ మరికొంతమంది కానిస్టేబుళ్లు కలిసి కడప ఐటీఐ వద్ద సిపిఐ మిత్రులతో కలిసి నిలబడి ఉన్న న్యాయవాది సుబ్రహ్మణ్యం ను ఒక ప్యాసింజర్ ఆటోలో బలవంతంగా ఎక్కించుకొని కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లి చితకబాది షర్టు కూడా చించి వేయడం పోలీసుల దుర్మార్గానికి అద్దం పడుతోందని అదేవిధంగా విక్రమ్ అనే న్యాయవాది పై బైండోవర్ కేసు పెడతామని బెదిరించడం పోలీసుల దౌర్జన్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. భారత న్యాయవాదుల సంఘం కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాల కార్యనిర్వాహక అధ్యక్షులు ఈశ్వర్ మాట్లాడుతూ న్యాయవాది సుబ్రమణ్యం ఏదైనా నేరం చేసి ఉంటే 41 ఏ నోటీసు ఇచ్చి న తర్వాతనే పోలీసులు అతనిపై చర్య తీసుకునే అవకాశం ఉంటుందని అలాంటిదేమీ లేకుండా తాను న్యాయవాదిని అని చెబుతున్నప్పటికీ పోలీసులు లెక్కచేయకుండా బలవంతంగా ఒక ప్యాసింజర్ ఆటోలో ఎక్కించుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకెళ్లి షర్టు చిచ్చు వేసి అసభ్యంగా ప్రవర్తించడం దారుణమని అన్నారు. న్యాయవాదులకే రక్షణ లేకపోతే ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు షరీఫ్ ,రాజ్ కుమార్ రాజు ,ధనుంజయ్ కుమార్, చిన్నయ్య , కృష్ణయ్య , హుమయున్ భాష, శ్రీధర్ మూర్తి, దేవపట్ల నాగముని , ఐఏఎల్ కడప ఉమ్మడి జిల్లా సహ కార్యదర్శి ఖాదర్ బాషా, ఎం నాగేశ్వరరావు ఆదిరెడ్డి నాయక్, ఖిజర్ అలి ఖాన్ వరలక్ష్మి , నిరంజన్ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజలకు మరింత చేరువుగా మండల పరిషత్ సేవలు

- రాయచోటిలో మండల పరిషత్ సముదాయ నూతన భవనం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్ని వర్గాల ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు నూతనంగా నిర్మించిన మండల పరిషత్ భవన సముదాయం అందుబాటులోకి వచ్చిందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నూతన భవనాన్ని ఎంపీపీ రాజమ్మ,స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి,బిసి నాయకుడు పల్లపు రమేష్ లతో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను మరింత చేరువ చేసే క్రమంలో సచివాలయ వ్యవస్థను పల్లె ప్రజల ముంగిటకు తీసుకువచ్చిందన్నారు. నాలుగేళ్ల పాలనలో ప్రతి పంచాయతీలో ఇంద్ర భవనాల్ల కనిపించే సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజి క్లినిక్లు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. ఈ క్రమంలోనే అన్నమయ్య జిల్లా కేంద్రంలోని రాయచోటిలో కోట్ల రూపాయలతో మండల పరిషత్ భవనాన్ని నిర్మించి అందుబాటులోకి రావడం శుభ పరిణామన్నారు. అభివృద్ధి లేదని విమర్శలు చేసే వారికి పంచాయతీలలో కనిపించే సచివాలయ భవనాలు, గ్రామీణ ప్రాంతాలకు ఏర్పాటుచేసిన తారు రోడ్లు, రాయచోటిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సమాధానం చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, ఏపీ ఐ ఐ సి స్టేట్ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, వైస్ ఎంపిపి జయపాల్ రెడ్డి,వి ఆర్ రెడ్డి,ఎంపిడిఓ మల్ రెడ్డి, తహసీల్దార్ ప్రేమంత్ కుమార్, ఎంపీటీసీలు ప్రభాకర్ రెడ్డి,రామచంద్రా రెడ్డి,నాగసుబ్బమ్మ,చిట్టెమ్మ,నాగవేణి,సహదేవమ్మ, సర్పంచులు పోలు సావితమ్మ,రాయవరం మమత,కసిరెడ్డి సుబ్బలక్ష్మి, కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి,ప్రభావతమ్మ ,తిరుపాల్ నాయుడు,ఫాహిదా,నాగవేణి,రెడ్డెమ్మ,వెంకటేష్ ,కో ఆప్షన్ సభ్యులుఖాదర్ బాష, దివాన్,నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

108 భక్తి గీతాలు ఆలాపన ప్రచార బ్యానర్లు విడుదల

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మన సంస్కృతి కళా సంస్థ తిరుపతి వారిచే 108 భక్తి గీతాలు ఆలాపన ప్రచార బ్యానర్లను రూరల్ సీఐ లింగప్ప ,ఎంపీడీవో నరసింహులు, తహశీల్దార్ మహేశ్వరి బాయ్ వారిచే బుధవారం ప్రచార నిమిత్తం విడుదల చేశారు. ఏప్రిల్ 5వ తేదీ మొలకల పౌర్ణమి తిరునాళ్ల సందర్భంగా దేవరాయ నల్ల గంగమ్మ ఆలయంలో 108 భక్తి గీతాలు జానపద పాటలు మధ్యాహ్నం నిర్వహిస్తున్నట్లు మన సంస్కృతి కళా సమస్త ప్రధాన కార్యదర్శి కలకట రెడ్డప్ప తెలిపారు. గ్రామీణ ప్రాంత కలలకు ప్రాణం పోసేందుకు కళా సంస్థ ఆధ్వర్యంలో భక్తి పాటలు ఆలపిస్తున్నట్లు వారు తెలిపారు .నేటికీ ప్రాచీన జానపద కళలకు చక్కటి ఆదరణ లభిస్తుందడం గర్వించదగ్గ విషయం అన్నారు. 2022వ సంవత్సరం నుండి మన సంస్కృతి కళా సమస్త సేవ భావంతో జానపద సంస్కృతి సాంప్రదాయ కళారూపాలు భక్తి భజన పాటలు ముందుకు తీసుకెళ్లడానికి మారుమూల ప్రాంతాలలో నీ గాయని గాయకులను వివిధ గుడులలో భక్తి పాటలు ఆలపిస్తూ చేస్తున్న కార్యకలాపాలను కరపత్రం ద్వారా విడుదల చేస్తున్నట్లు తెలిపారు .మన సంస్కృతి కళాజాత వారు చేస్తున్న ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని సిఐ లింగప్ప తాసిల్దార్ మహేశ్వరి బాయ్ ఎంపీడీవో నరసింహులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై షరీఫ్, ఆలయ పూజారి వెంకట శేషయ్య, రంగాని కృష్ణమ నాయుడు, శంకర రాజు, సుధీర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనత రహిత జిల్లాగా మార్చుదాం

- వైద్యాధికారులను ఆదేశించిన కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లాను రక్తహీనత రహిత జిల్లాగా మార్చేందుకు వైద్యాధికారులు సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గిరిషా పిఎస్ సూచించారు. అందుకు అవసరమైన ఎన్‌సీడీ స్క్రీనింగ్‌తో పాటు ప్రజలకు డిజిటల్ ఆరోగ్య ఐడీని ఆరోగ్య కార్యకర్తలు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బుధవారం అన్నమయ్య జిల్లా కేంద్రం, రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ లో ఎన్‌సీడీ -సిడి సర్వే, ఏఎన్ఎం ఫీడ్ బ్యాక్, గ్రీవెన్స్, అనీమియా తదితర అంశాలపై వైద్య అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మారుతున్న ఆహారపు అలవాట్లతో వయస్సు నిండ కుండానే జబ్బులు చుట్టుముడుతున్నాయన్నారు. వ్యాధి ముదిరిపోయే వరకు గుర్తించకపోవడంతో ప్రాణాంతకంగా మారుతున్నాయని అభిప్రాయ పడ్డారు. ఈ నేపథ్యంలో ముప్పుగా పరిణమించిన అసాంక్రమిక వ్యాధుల (ఎన్‌సీడీ) కట్టడిలో భాగంగా సార్వత్రిక ఆరోగ్య పరీక్షల కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. మధుమేహం, రక్తపోటు, బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) సహా పలు రకాల స్క్రీనింగ్ పరీక్షలను ఏఎన్ఎంలు ఇంటింటికి తిరిగి త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎన్‌సీడీ సర్వేలో గుర్తించిన అసాంక్రమిక వ్యాధుల బాధితులకు ప్రభుత్వమే ఉచితంగా వైద్య సేవలు అందిస్తోందన్న విషయాన్ని ప్రజలకు తెలియపరచాలన్నారు. ప్రతి అంగన్ వాడీ కేంద్రంలో

ఎన్ సిడి -సీడీ సర్వేలో భాగంగా జీరో నుంచి ఆరు సంవత్సరాల పిల్లల వివరాలను నమోదు చేయాలన్నారు. జిల్లాను రక్తహీనత లేని జిల్లాగా మార్చేందుకు వైద్య అధికారులు కృషి చేయాలని సూచించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు హిమోగ్లోబిన్ పరీక్షలు తప్పులు లేకుండా జాగ్రత్తగా చేయాలన్నారు. ఈ సమీక్షలో డిఎంహెచ్ ఓ డాక్టర్ కొండయ్య, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మండల నాయకుడు

- నియోజకవర్గంలో బలమైన నేతగా గుర్తింపు
- జగనన్న ప్రభుత్వ హయాంలో అర్హులకు సంక్షేమ పథకాలు
- విశాలాంధ్రతో మండల నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య

విశాలాంధ్ర-అట్లూరు : చెరగని చిరునవ్వు, ఆత్మవిశ్వాసం, రాజసం ఉట్టిపడే ఆహార్యం, ధైర్యాన్ని ఇచ్చే ఆత్మీయ పలకరింపు, తెలుగు పదానికి ఆత్మీయ ప్రతిబింబం అట్లూరు మండల ప్రజల గుండెచప్పుడు, కార్యకర్తల సంక్షేమానికి మానవత్వం జోడించిన ఆపద్బాంధవుడు పోతిరెడ్డి రెడ్డయ్య. ఈ పదం వింటే చాలు మనకు గుర్తుకు వచ్చేది నిరంతర ప్రజానాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య అని చెప్పడంలో సందేహం లేదు. కార్యకర్తగా జీవితాన్ని ప్రారంభించి ఆయన అంచెలంచెలుగా ఎదిగి ఎంతో మంది నిరుపేదల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నాడు.అట్లూరు మండలంలో అట్లూరు, వరికుంట్ల గ్రామ పంచాయతీలో జగనన్న గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులకు తన ట్రాక్టర్‌ను ఉచితంగా తీసుకెళ్లవచ్చని మట్టి, ఇసుక తోలుకునేందుకు ఉపయోగించుకోవచ్చన్నారు. రాజకీయ నేతగా అంచెలంచెలుగా ఎదిగి నియోజకవర్గ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం పొందిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఎవరికి ఏ కష్టం వచ్చినా తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డా.సుధల ఆదేశాలు శిరసావహిస్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. గ్రామస్థాయి కార్యకర్త నుండి నియోజకవర్గస్థాయి జిల్లా స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలుకరిస్తూ అన్ని వర్గాలను



కలుపుకొని వైసీపీ కేడర్‌ను బలోపేతం చేస్తున్నాడు. బద్వేల్ నియోజకవర్గ కేంద్రంలో అట్లూరు మండలంలో వైసీపీ బలమైన కీలకనేతగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీ వైఫల్యాలు ప్రజల్లో తీసుకెళ్లడం ఒకెత్తయితే పార్టీని ముందుండి నడిపిస్తూ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నారు. పార్టీలో ఉన్న చిన్న చిన్న అసమ్మతిలను తొలగిస్తూ అందరినీ కలుపుకొని పార్టీని ఏకతాటిపైతెచ్చేందుకు మండలంలో ఏకైక నాయకుడు ఆయనే. ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయం. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మరోమారు సీఎం జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసేందుకు ఆయన చేస్తున్న కృషి వెలకట్టలేదని చెప్పడంలో సందేహం లేదు. అట్లూరు, వరికుంట్ల గ్రామపంచాయతీలో గృహ నిర్మాణ లబ్ధిదారులకు పార్టీలకతీతంగా తన డ్రైవర్ చెన్నయ్య ఫోన్ నెంబరు 6281857620ను ఇచ్చి ఉచితంగా ట్రాక్టర్‌ను తీసుకెళ్లవచ్చన్నారు.

దొంగల బారి నుండి ఏపీ ఎండీసీని కాపాడుకుందాం: ఏఐటియుసి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మంగంపేటలోని ప్రభుత్వ రంగ సంస్థ ఏపీఎండీసీని దొంగల బారి నుండి కాపాడుకుందాం అని ఏఐటియుసి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు టి. రాధాకృష్ణ పేర్కొన్నారు. బుధవారం పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీఎండిసి సంస్థ ప్రతిష్టను భంగం కలిగించే విధంగా ఇంటి దొంగలు తయారయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మధ్యకాలంలో మంగంపేట బైరైటీస్ ప్రాజెక్టు నందు వేయింగ్ బ్రిడ్జిలో పనిచేస్తున్న ఎంప్లాయిస్ బైరైటీస్ ను దొంగలించారని కంపెనీ అధికారులు కొంతమందిని విచారించి ఐదు మంది సంస్థలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. దీనిని బట్టి దొంగతనం చేసిన దొంగలపై సమగ్ర విచారణ జరగలేదన్నారు. విచారించే పద్ధతి సరికాదన్నారు. యాజమాన్యంపై ఒత్తిడి రాకుండా ఐదుగురుని సస్పెండ్ చేసి చేతులు దులిపేసుకున్నారన్నారు. దొంగతనం చేసిన వారు, చేయని వారిని ఇందులో కలిపి కోట్ల రూపాయలు సంపాదించుకున్న వారిని పట్టుకోకుండా ఉద్యోగాలు చేస్తూ లక్షల రూపాయలు ఖర్చుపెట్టి లారీలు కొని ఎంప్లాయ్ కి అన్నం పెడుతున్న సంస్థని దోచుకొని తెలియని అమాయకుల నటించడం దారుణం అన్నారు. ఇలాంటి వారిపై సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణ జరపకుండా కాలయాపన చేస్తూ సంస్థకు నష్టం కలిగించే ప్రయత్నం యాజమాన్యమే నిర్లక్ష్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెమెరాలు

ఏర్పాటుచేసిన, సెక్యూరిటీని నియమించిన, పగడ్బందీగా గేట్లు ఏర్పాటు చేసిన బైరైటీస్ లో అక్రమ రవాణా జరగడం దారుణం అన్నారు. ఇఆర్ పి విధానాన్ని తారుమారు చేసి కంప్యూటర్ నే మోసం చేసి ఆర్ ఎఫ్ ఐ డి యాజమాన్యంతో కుమ్మక్కై అక్రమ రవాణా జరిగిందంటే సంస్థకు ఇంకెక్కడ భద్రత ఉందని ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి దోషులను కఠినంగా శిక్షించాలని ఎపిఎండిసి ఎండిని కోరారు.

ప్రతి ఒక్కరూ జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసులు నాయక్

విశాలాంధ్ర-పీలేరు: ప్రతి ఒక్కరూ జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసులు నాయక్ అన్నారు.పీలేరు కోర్టు ఆవరణంలో సాయంత్రం పోలీస్ అధికారులతో, న్యాయవాదులతో సమావేశం నిర్వహించడం జరిగినది ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం ఈనెల 13వ తేదీ అనగా రెండవ శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. అక్షిదారులు బ్యాంక్ అధికారులు న్యాయవాదులు ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. రాజుకి పోదగ్గ కేసులు అనగా క్రిమినల్ కాంపౌండ్ కేసులు సివిల్ కేసులు మోటార్ వాహన కేసులు కుటుంబ తగా తగాదాల కేసులు మొదలైన కేసులను ఈ జాతీయోలోపదాలతో కేతులను పరిష్కరించుకోవచ్చని ఇది

తరిత కట్టిన వెంటనే ఉపశమనం కలుగుతుందని ఎన్నో ఏళ్ల తరబడి కేసులు పెండింగ్లో ఉన్న అలాంటి కేసులు ఈ జాతీయ లోక్దాలతో పరిష్కరించుకుంటే ప్రతి ఒక్కరికి ఉపశమనం కలుగుతుందని తెలియజేశారు అలాగే పోలీస్ అధికారులు తమ స్టేషన్ నుండి ఎక్కువ కేసులు పరిష్కరించే విధంగా చూడాలని తమ తమ మండల నియోజకవర్గంలో కక్షిదారులను పిలిచి రాజీ పోయే విధంగా చూడాలని అధికారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏపీపీ శారద, పీలేరు సీఐ, ఎక్సైజ్ సీఐ, ఇతర స్టేషన్ అధికారులు కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

తపస్య పాఠశాల యాజమాన్యానికి కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

డిబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బద్దె భాను ప్రకాష్

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండలం దొడ్డిపల్లి పంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న తపస్య పాఠశాలకు ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేవు వ్యవసాయ భూమిలో కమర్షియల్ బిల్డింగ్ కడుతున్న దానికి సంబంధించిన ల్యాండ్ కన్వర్షన్ మండల రెవెన్యూ అధికారుల నుంచి తీసుకోలేదు ఆ తర్వాత గ్రామ పంచాయతీ నుంచి లేఅవుట్ అప్రోవల్ కూడా తీసుకోలేదు ఇవేమీ లేకుండా కూడా బిల్డింగ్ పనులు సరే వేగంగా జరుగుతున్నాయి దానికి సంబంధించినటువంటి అధికారులు పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి, మండలాల రెవెన్యూ అధికారికి అనేక సార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదు అదేవిధంగా ప్రైవేట్ పాఠశాల అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ము అని కరపత్రాలు పంచుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా

అడ్మిషన్లు చేస్తున్నారు ఈ విషయంపై మండల విద్యాధికారి ఫిర్యా దు చేసిన పట్టించుకోని వారి పై చర్యలు తీసుకోవాలని డిబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బద్దె భాను ప్రకాష్ తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకం గా నిర్వహిస్తున్న ఇలాంటి పాఠశాలలపై పాఠశాల యాజమాన్య సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారని తెలిపారు.